# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 11 సంచిక : 146 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:11 Issue : 146 28-09-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం
## పల్లా శ్రీనివాసరావు

**టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు**



అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు

- తరువాయి 2లో..

## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి..

- పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ప్రవాహం
- 8-9 లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద
- ప్రభావిత జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరింపు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాజ్‌వేలు దాటవద్దని హెచ్చరిక



భద్రాచలం సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

# పల్లె పండుగ 3.0

- ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన
- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు



అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆ రెండు పార్టీలతో నష్టమే..

### ఈ నెల 30న ఆధారాలతో వస్తా: విజయసాయిరెడ్డి

- ఈ నెల 30న విశాఖలో విజయసాయి రెడ్డి కీలక ప్రెస్‌మీట్
- రెండు కుటుంబ పార్టీల వల్ల రాష్ట్రానికి నష్టమంటూ ఆరోపణ
- ఆధారాలతో సహా వివరాలు బయటపెడతానని ప్రకటన
- ఉత్తరాంధ్ర సమస్యలు, మత మార్పిడులపైనా మాట్లాడనున్నట్లు వెల్లడి
- ప్రజల ముందు మరో 5 కొత్త ప్రతిపాదనలు ఉంచనున్న విజయసాయి



అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి మరో కీలక ప్రెస్‌మీట్‌కు సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనం లేకపోగా, తీవ్ర నష్టం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు, విశాఖపట్నంలోని దసపల్లా హోటల్ వేదికగా ఈ వివరాలను వెల్లడిస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు కీలక అంశాలను ప్రస్తావించనున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయం, ప్రస్తుత రాజకీయాల్లోని తెరవెనుక పొత్తులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మత మార్పిడుల వంటి విషయాలపై మాట్లాడతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆయన ఆహ్వానించారు. ఇప్పటికే విజయవాడ, అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ల ద్వారా 10 ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచినట్లు ఆయన గుర్తుచేశారు. తాజాగా విశాఖ సమావేశంలో మరో 5 కొత్త ప్రతిపాదనలను ముందుకు తేనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి తన సోషల్ మీడియా ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

### చివరి నిమిషంలో

## బ్యాంకుల సమ్మె వాయిదా..

### యథావిధిగా కార్యకలాపాలు

- చివరి క్షణంలో వాయిదాపడ్డ మూడు రోజుల బ్యాంకు ఉద్యోగుల సమ్మె
- 5 రోజుల పని వారంపై కమిటీ ఏర్పాటుకు ఐబీఏ అంగీకారం
- అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'కు మొబైల్ రిటైలర్ల పిలుపు
- యూపీఐ మర్చంట్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ వ్యాపారుల నిరసన
- తమకు సంబంధం లేదన్నసీఏఐటీ

దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరగాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషంలో వాయిదా పడింది. దీంతో వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో

- తరువాయి 2లో..




### ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై

## ఫుడ్ సేఫ్టీ దాడులు..

## 25 మూసివేత

**మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు**

**మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ**

**లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు**

అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార

- తరువాయి 2లో..



## భారత రైల్వేలో కొత్త శకం..

### దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా

- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం




భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (రాచీ+) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

- తరువాయి 2లో..

## శ్రీశైల క్షేత్రం నూతన ఏఈఓగా హర్యానాయక్ ఎంపిక




శ్రీశైలం, సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

:శ్రీశైల దేవస్థానం నూతన ఏ.ఈ.ఓ గా పదోన్నతి. అష్టాదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో పర్యవేక్షకులుగా విధులను నిర్వహిస్తున్న హర్యానాయక్ కు ఏ.ఈ.ఓ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులను దేవస్థానం జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అధికారికంగా శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం, శ్రీనివాసరావుల చేతుల మీదుగా సంయుక్తంగా పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారిని శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం

- తరువాయి 2లో..

### అక్టోబర్ 12 నుంచి

## శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..

## షెడ్యూల్ విడుదల!

అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో త్వరలో జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే సాలకట్ల బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన టీటీడీ, ఇప్పుడు దసరా నవరాత్రి ఉత్సవాలకు సన్నద్ధమవుతోంది.

**ప్రత్యేకతలు మరియు విశేషాలు**

చాంద్రమానం ప్రకారం వచ్చే అధికమాసం కారణంగా ఈ ఏడాది తిరుమలలో రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆశ్వయుజ మాసంలో దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఈ ఉత్సవాలు జరగడం ఆనవాయితీ. అయితే, ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం వంటి కార్యక్రమాలు ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు రోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనం ఇస్తారు. ఉత్సవాలలో అక్టోబరు 16న అత్యంత ప్రాముఖ్యమైన గరుడ వాహన సేవ సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది. అలాగే అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న ఉదయం చక్రస్నానంతో ఈ వేడుకలు పరిసమాప్తం కానున్నాయి. సాధారణంగా ఉదయం సేవలు 8





- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

# కుటుంబ నియంత్రణకు కాలదోషం!

: ఒకప్పుడు జనాభా పెరిగిపోతోందని గగ్గోలు పెట్టిన ప్రభుత్వాలు రానురాను జనాభా తగ్గిపోతోంది కనుక 'పిల్లల్ని కనండం'టూ కొత్త నినాదం అందిపుచ్చుకుని దానికి కూడా ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలుంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఏరకమైన అధికార పీఠం మీద కూర్చునేందుకు పనికిరాదని చట్టాలు నిర్దేశించాయి. అంటే ఏలినవారు ఆనాటి పరిస్థితులను బట్టి అలాంటి శాసనాలు అమల్లోకి తెచ్చారు. అప్పుడెప్పుడో ఇందిరమ్మ పాలనలో ఎమర్జెన్సీ సమయంలో కుటుంబ నియంత్రణ పేరిట ఆవిడగారి సుపుత్రుడు చేసిన ఆకృత్యాలు అన్నీఇన్నీకావు. యువతరం కుర్రోళ్లను కట్టిపడేసి కుటుంబ నియంత్రణ కోసం బలవం తంగా వేసక్టమీ ఆపరేషన్లు చేసి పారేశారు. అత్యంత వేగంగా పెరిగిపోతున్న జనాభాను అరికట్టలేకపోతే వారిని పెంచి పోషించలేమనే ఆలోచనలో ఆ రోజుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు తెగపడ్డారు. అటు నగరాల నుంచి గ్రామాల దాకా వైద్య ఆరోగ్య శాఖకు లక్ష్యాలు నిర్దేశించారు కూడా. ఆ తర్వాత 'నియంత్రణ' కాదు కుటుంబం యా వత్తు సుఖసంతోషాలతో జీవించాలంటే ఇద్దరు లేకముగ్గురు చాలు' అనే నినాదాన్ని జనంలోకి బలంగా తీసుకువెళ్లారు. దాన్నే ఇద్దరైతేనే ముద్దు అని మార్చి జీవనసారాన్ని బోధించారు. అదే 'కుటుంబ సంక్షేమ కార్యక్రమం'గా మార్పు చేశారు. ఇప్పటికీ ఆ స్కీములు నడుస్తున్నట్లే ప్రభుత్వ లెక్కల్లో నమోదై ఉంది. లక్ష్యాలు మారాయి. కనుక ఆ పథకాన్ని కొనసాగించడంలో అర్థంలేదు. కారణం ఇక పిల్లలు కావాలనుకున్నా, వద్దనుకున్నా ప్రభుత్వం తర పున ప్రభుత్వ పెద్దలే కంటే గింటే కవలల్ని కన్నా స్వాగతి స్తాం అంటున్నామన్న ప్రభుత్వాల ప్రయాన వింటూనే విన్నాం.

అయితే కాస్త ఆలస్యంగానైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరుచుకుని కుటుంబ నియంత్రణే అవసరమే లేన ప్పుడు దానికిచ్చే ప్రోత్సాహకాల బట్వాడా ఎందుకు? అనే ఆలోచనలో పడింది. తాజాగా కుటుంబ నియంత్రణకు సంబంధించిన అన్ని రకాల ప్రోత్సాహకాలను తక్షణమే నిలిపివేయాలని ప్రధాని ఆర్థిక సలహా మండలి సిఫార్సు చేసింది. కుటుంబ నియంత్రణ అవార్డులు, ప్రపంచజనాభా దినోత్స వాలు, జనాభా నియంత్రణ కోసం నిర్వహించే వేసక్టమీ పక్షోత్సవాలను తక్షణమే ఆపేయాలని కోరింది. ప్రతి జంటా ఇద్దరు పిల్లల నిబంధనను కట్టుబడి ఉండేలా చేసేందుకు ఇచ్చే 'ఆశా' ప్రోత్సహకాలను రద్దు చేసింది. స్టెరిలైజేషన్తో ముడిపడిన అన్ని ప్రోత్సాహక చెల్లింపులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. 1952లో ప్రపం చంలోనే తొలిసారిగా దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ పథకాలను ప్రవేశపెట్టింది. అవసరం ఉన్నా లేకున్నా ఇప్పటికీ ఆ పథకాలు ఉనికిలో ఉన్నాయి. ప్రస్తుతం నడుస్తున్న చరిత్రలో సింగపూర్ వంటి దేశాలు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనడానికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో అప్పటి పాలకులు దేశ జనాభావేగంగా పెరగడాన్ని బట్టి దేశాభివృద్ధికి జనాభా నియంత్రణ తప్పనిసరియని కుటుంబ నియంత్రణ కార్య క్రమాలను అమల్లోకి తెచ్చాయి. అటుపై జననాలు తగ్గించి మాతాశిశు సంరక్షణ లక్ష్యంలో చాన్నాళ్లు ముందుకు సాగిం ది.

**భారత్ ప్రథమస్థానంలో ఉంది**

1977 లక్ష్యాలు కొద్దిగా మార్చి కుటుంబ సంక్షేమశాఖగా మారింది. ఎన్నో లక్షల మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసిన కేంద్రప్రభుత్వం వద్ద వాటి సంఖ్య తెలిపే రికార్డులేమీ భద్రంగా లేవనే మాట వినిపిస్తోంది. 1970 నుంచి 2007 వరకు కోట్లాది మంది పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేసుకున్నట్లు తేటతెల్లమైనా ఎన్ని కోట్ల మంది అనే లెక్కలు తేలలేదు. కాలక్రమంలో కుటుంబ నియంత్రణ పథకానికి కాలదోషం పట్టింది. సంక్షేమం సంగతి దేవుడెరుగు బాలింతగానో చూలింతగానో ఉండగా ధను ర్వాతం పడకుండా వారి సంక్షేమానికి వైద్య ఆరోగ్య శాఖ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఎంత మందిని కాపాడ గలిగారో చెప్పగలిగిన అంకెలూ కనపడవు. 2008 నుంచి 2019ల మధ్య దేశంలో దాదాపు 5.16 కోట్ల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయన్న అంకెలను మాత్రం ప్రభుత్వం ప్రకటిస్తోంది. వివిధ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలు, ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ద్వారానే వీటి వివరాలైనా తెలిసాయి. దేశంలో శాశ్వత కుటుంబ నియం త్రణ మేలనుకున్నవారు మాత్రమే. ముఖ్యంగా మహిళల్లో ఇతరత్రా దుష్ప్ర భావాలు కలుగకుండా ట్యుబెక్టమీ లేక లాపరోస్కాపీ విధానంలో శస్త్రచికిత్సలు చేయించుకున్నారం తే! ప్రపంచంలోనే మహిళల స్టెరిలైజేషన్ జరుపుకుంటున్న దేశాలలో భారత్ ప్రథమస్థానంలో ఉంది. కానీ పురుషులు ఈ కుటుంబ నియంత్రణలో భాగంగా వేసక్టమీ చేయిం చుకున్న సందర్భా లు బహు తక్కువ. 0.3 శాతం మంది మాత్రమే వేసక్టమీ ఆపరేషన్లు చేయిస్తున్నారు.

**నిబంధనలతో ఉన్న చట్టాలను ఎత్తి వేయాలని**

తాజా దేశ కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జనాభా పెరు గుదల అవసరాలను ఏకరవు పెడుతూ ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మందిని కంటే స్థానిక ఎన్నికలో అనర్హత వేటు వేసే నిబంధనలతో ఉన్న చట్టాలను ఎత్తి వేయాలని సలహా మండలి సిఫార్సు చేసింది. 'ద ఘోస్ట్ ఆఫ్ పాపు లేషన్ పాస్ట్, హౌ పాపులేషన్ కంట్రోల్ పెర్సిస్ట్ ఇన్ ఇండియా' పేరిట సూచనల పత్రాన్ని కేంద్ర ప్రభుత్వం ముందుంచిం ది. దాంతో ఈ పత్రంలో ఉన్న అంశాలన్నీ సర్వసమ్మతమే నంటూ సదరు పత్రాన్ని స్వాగతించింది. సంతానోత్పత్తి తగ్గించే నియంత్రణ చర్యలను ఆపివేసి జనాభా సమానత్వం, సంసిద్ధతపై దృష్టి సారించాలని సూచించింది. శస్త్ర చికిత్సలు చేసుకునే వారికిచ్చే వేతన నష్టపరిహారాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరింది. ఇలాంటి ప్రోత్సహకాలు ఇవ్వడం ప్రస్తుత లక్ష్యాలకు పూర్తి భిన్నం కనుక ఖజానాకు నిధులు మిగిల్చి దుర్వినియోగమనే అపప్రథ రాకుండా చూసేందుకు కేంద్రప్రభుత్వ ప్రధాని ఆర్థిక సలహా మండలి సంకల్పించింది. కాస్త ఆలస్యమైనా ప్రభుత్వ కోశాగారానికి లక్ష్మీకళ వచ్చిపడ్తోంది.

## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారత రైల్వేలో కొత్త శకం..

ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (ఊజ) ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు. రైల్వే శాఖ విడుదల చేసిన ట్రయల్ డేటా ప్రకారం, ఈ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్ ద్వారా డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించవచ్చు. దీనివల్ల ఇంధన ఖర్చు గణనీయంగా ఆదా అవ్వడంతో పాటు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు కూడా తగ్గుతాయి. ఒక డీపీసీపై ఏటా రూ.11.9 లక్షలు, ఎనిమిది కోచ్‌ల రైలుపై సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా అవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది.ప్రతి డీపీసీలో 2,200 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఎల్ఎన్జీ ట్యాంకును అమర్చారు. ఇందులో 850-900 కిలోల వరకు ఎల్ఎన్జీని నింపవచ్చు. ఒక్కసారి ట్యాంకును పూర్తిగా నింపితే రైలు సుమారు 1,600 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా రూ.1,542 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సబర్మతిలో రూ.700 కోట్లతో నిర్మించిన ఔూ+-12 లోకోమోటివ్ నిర్వహణ షెడ్‌ను ప్రారంభించి, ఒక ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జెండా ఊపి పంపించారు. వీటితో పాటు అహ్మదాబాద్-పాలన్‌పూర్, అహ్మదాబాద్-సమఖియాలీ సెక్షన్లలో దేశీయ పరిజ్ఞానంతో తయారైన 'కవచ్' రైలు రక్షణ వ్యవస్థను, రెండు రైల్వే సెక్షన్లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను, సబర్మతి-సర్ఖేజ్ సెక్షన్ డబ్లింగ్ పనులను కూడా ప్రారంభించారు. రైలు పనితీరుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఖర్చులను, కాలుష్యాన్ని తగ్గించేందుకు రైల్వే శాఖ చేస్తున్న ప్రయోగాలకు ఈ ఎల్ఎన్జీ రైలు నిదర్శనంగా నిలుస్తోంది.

## శ్రీశైల క్షేత్రం నూతన ఏఈఓగా హర్యానాయక్ ఎంపిక

దేవస్థానంలో పదోన్నతి పొందిన ఏ.ఈ.ఓ హర్యానాయక్ విధుల పట్ల అంకితభావంతో పని చేయడంతో అంచలంచెలుగా ఎదుగుతూ ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ పదోన్నతిని మరింత బాధ్యతను పెంచిందని శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో మరియు భక్తులకు మరింత సేవలు అందించే విధంగా తమ విధులను కొనసాగించాలని చెప్పారు. శ్రీ స్వామి అమ్మవార్ల ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు తెలిపారు.

## అక్టోబర్ 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..

నుండి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుండి 9 గంటల

వరకు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం

కలగకుండా టీటీడీ పకడ్బందీ చర్యలు చేపట్టింది.

**నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:**

అక్టోబరు 11: అంకురార్పణం (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు)
అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 13: చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 14: సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 16: మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6:30 గంటలకు)
అక్టోబరు 17: హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 19: స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు)
అక్టోబరు 20: చక్రస్నానం (ఉదయం 6 గంటలకు)

అక్టోబరు 20వ తేదీ ఉదయం జరిగే చక్రస్నానంతో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

**చివరి నిమిషంలో**

## బ్యాంకుల సమ్మె వాయిదా..

యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ యథావిధిగా పనిచేస్తాయని యూనియన్ ప్రకటించింది. వారానికి ఐదు రోజుల పని దినాల డిమాండ్‌పై చర్చించేందుకు వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడానికి ఐబీఏ అంగీకరించింది. ప్రస్తుతం నెలకు రెండు, నాలుగో శనివారాలు మాత్రమే బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. కొత్త కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలించి, ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటుందని యూఎఫ్‌బీయూ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు ఇతర పెండింగ్ అంశాలపై కూడా చర్చలు జరపనున్నట్లు వెల్లడించింది.

**అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'**

ఇదిలావుండగా, మొబైల్ రిటైలర్లు మరో నిరసనకు సిద్ధమవుతున్నారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీ (ఎండీఆర్) విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2న 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చింది. ఆ రోజు మొబైల్ దుకాణాల్లో యూపీఐ చెల్లింపులు స్వీకరించకుండా క్యూఆర్ కోడ్‌లపై నల్ల వస్త్రం కప్పి నిరసన తెలుపుతామని పేర్కొంది. ఈ కొత్త ఛార్జీల వల్ల చిన్న రిటైలర్లపై నెలకు రూ.2,000 నుంచి రూ.12,000 వరకు భారం పడుతుందని ఏఐఎంఆర్ఏ ఆరోపించింది. అయితే, ఈ నిరసనలో తాము పాలుపంచుకోవడం లేదని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) స్పష్టం చేసింది. బ్యాంకు సమ్మె వాయిదా సానుకూల పరిణామం కాగా, యూపీఐ ఛార్జీల వ్యవహారం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు.. 25 మూసివేత

భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి. వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## మంత్రి లోకేష్ చేతుల మీదుగా మరో 372మందికి పట్టాభిషేకం

### నేడు కుంచనపల్లిలో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమం



అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మంగళగిరి: దశాబ్దాలుగా వారు అక్కడే నివసిస్తున్నారు. నానా కష్టాలు పడి ఇళ్లు నిర్మించుకున్నారు. సొంత ఇంట్లోనే ఉంటున్నా ఏదో తెలియని భయం. కష్టం వస్తే ఇల్లు అమ్మలేరు, ఎవరూ కొనరు. రుణం తీసుకుందామంటే యాజమాన్య పత్రాలు లేని దుస్థితి. సొంతింటి కలసాకారమైన హక్కులు లేక దిక్కులు చూస్తున్న మంగళగిరి నియోజకవర్గం ప్రజలకు.. నాడు నారా లోకేష్ ఇచ్చిన హామీ నేడు వరమైంది. ఎన్నో అడ్డంకులను అధిగమించి, న్యాయపరమైన వివాదాలు పరిష్కరించి.. పేదలకు హక్కు కల్పించే ఒక మహా యజ్ఞం చేపట్టారు మంత్రి నారా లోకేష్. ఇప్పటివరకు వేలాదిమందికి వేల కోట్ల విలువైన ఆస్తి హక్కులు కల్పించిన కార్యక్రమం "మన ఇల్లు -- మన లోకేష్". సోమవారం తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్ లో ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం మంత్రి లోకేష్ చేతుల మీదుగా జరగనుంది. మరో 372మందికి పట్టాలు అందజేయనున్నారు. గత ఎన్నికల సమయంలో 2029లోగా నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న ప్రతి లబ్ధిదారుడికి పట్టాలు అందజేస్తానని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. ఆ మాట మేరకు ఇప్పటికే దాదాపు 80శాతం వరకు పట్టాల సమస్యను పరిష్కరించారు. కేంద్రప్రభుత్వంతో ముడిపడివున్న మరికొన్ని భూముల సమస్యను పరిష్కరించాల్సి ఉంది. వాటిపై కూడా కేంద్ర పెద్దలతో మంత్రి లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి లోకేష్...తొలివిడతగా గతఏడాది ఏప్రిల్ నెలలో 3,002 మందికి, రెండోవిడత ఈ ఏడాది జులై నెలలో 2,634మందికి బట్టలు పెట్టి మరీ పట్టాలు అందజేశారు. మొదటి, రెండు విడతల్లో దాదాపు రూ.2వేల కోట్లు విలువైన భూములకు రూపాయి ఖర్చులేకుండా లబ్ధిదారులకు ఉచితంగా శాశ్వత పట్టాలను అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల్లో పేదలు దాదాపు మూడు దశాబ్దాలకు పైబడి ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి చెందిన ఆక్రమిత భూములు కావడంతో వీటికి ఎటువంటి పట్టాలు లేవు. అటువంటి వారికి పట్టాలు ఇప్పిస్తానని ఎన్నికలకు ముందు ప్రజలకు లోకేష్ హామీ ఇచ్చారు. నాడు ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు వివిధ శాఖలకు చెందిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ పలుమార్లు సంప్రదింపులు జరిపి, కేబినెట్ వరకు తీసుకెళ్లి శాఖలవారీగా స్థలాల సమస్యను పరిష్కరించారు. యువనేత లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## వీలైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి తెస్తాం: కందుల దుర్గేశ్

అమరావతి సెప్టెంబర్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వ్యక్తిగత వినియోగం కోసం అత్యంత విలాసవంతంగా గత పాలకులు రుషికొండ ప్యాలెస్‌ను నిర్మించారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. హోటల్ రూమ్‌ల వినియోగానికి అనుగుణంగా ఈ ప్యాలెస్ లేదని తెలిపారు. దీంతో పెద్ద సంస్థలు నిర్వహణకు ముందుకు రావడం లేదన్నారు. మంత్రి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు. "గత పాలకులు ఇష్టానుసారంగా రుషికొండ ప్యాలెస్‌ను నిర్మించారు. గత ప్రభుత్వం చేసిన కొన్ని పాపాలు కడిగేందుకు జీవితాలే సరిపోవు. రుషికొండ ప్యాలెస్‌ను ఆతిథ్య రంగానికే అప్పగిస్తాం. వీలైనంత త్వరగా ప్యాలెస్‌ను వినియోగానికి తెస్తాం" అని చెప్పారు. ఇక రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలపై దృష్టిపెట్టామని మంత్రి తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ.. ముందుకువెళ్తామన్నారు.




## ఆ అంటే అభివృద్ధి ఆ అంటే ఆనందరావు అనేలా
## కూటమి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో
## నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం



**అమలాపురం సెప్టెంబర్ 27 తెలుగు రాష్ట్రం న్యూస్**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు మూడు నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో అపార అనుభవంతో విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్దే ధ్యేయంగా అమలాపురం నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అ అంటే అభివృద్ధి ఆ అంటే ఆనందరావు అంటూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్న అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు ఆనందరావు

**ఐదేళ్ల పాలనలో 20 బ్రిడ్జిలు నిర్మించడమే లక్ష్యం**

అమలాపురంలో ఇప్పటికే పలు బ్రిడ్జిలు నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధులు తీసుకొచ్చామని మరికొన్ని బ్రిడ్జిలు నిర్మాణానికి ఆర్ అండ్ బి ఆర్థిక శాఖ మంత్రులను కలిసి నిధులు కోరామని నిధులు సమకూరితే మరిన్ని బ్రిడ్జిలు పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఐదేళ్ల పాలనలో సుమారు 20 బ్రిడ్జిలు నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు

**రోడ్డుల శంకుస్థాపనకు ముహూర్తం**

నియోజకవర్గంలో అమలాపురం రూరల్ కిత్తన చెరువు రోడ్డు, సన్నవిల్లి రోడ్డు, మున్సిపల్ రోడ్డు తదితర పనులను చేపడతామని త్వరలో ఆయా రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు

**విద్యారంగంలో మరిన్ని అభివృద్ధి పనులు**

అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో డిగ్రీ కాలేజీని తీసుకొచ్చామని వచ్చే ఏడాది అమలాపురంలో పాలిటెక్నిక్ కాలేజీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అలాగే నియోజకవర్గానికి ఐటీ రంగాన్ని



తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పా

**సోషల్ మీడియా విమర్శలపై ఎమ్మెల్యే ఎద్దేవా**

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ వాటిని చూసి ఓర్వలేక కొందరు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు గత ఐదేళ్ల పాలనలో దెబ్బతిన్న రోడ్లు ఇతర పనులపై సమస్యలపై వీడియోలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు

**కూటమి ప్రభుత్వం పర్యాటకానికి పెద్దపీట**

ఎస్ యానం సముద్ర తీర ప్రాంతంలో వైట్ సేండ్ ను గుర్తించి బీచ్ గా అభివృద్ధి చేసి ప్రజలకు జీవనోపాధి మెరుగుపరిచే విధంగా అత్యాధునిక సాంకేతికతతో అంతర్జాతీయ టూరిస్టులను ఆకర్షించే విధంగా రూపుదిద్దుతున్నామని వచ్చినవారికి అన్ని రకాలుగా వసతులు ఉండే విధంగా రిసార్టులు నిర్మిస్తున్నామని వాటితో చాలామందికి జీవనోపాధి లభిస్తుందని చిరు వ్యాపారస్తుల జీవనోపాధి సాగుతుందని ఆయన తెలిపారు

**ఆడపడుచులకు సంక్రాంతి సంబరాల వేదిక**

నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించే సంక్రాంతి సంబరాలు వచ్చే పుట్టింటి ఆడపడుచులు ఆనందంగా ఉత్సాహంగా గడిపేందుకు ఎస్ యానం బీచ్ లో మూడు రోజులు మహిళల వాలీబాల్ పోటీలు, సినీ ఆర్కెస్ట్రా గాయకులతో కచేరి నిర్వహిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి అమలాపురం నియోజకవర్గం లో ఆ అంటే అభివృద్ధి ఆ అంటే ఆనందరావు అనే తీరుగా అమలాపురం మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తెలిపారు





పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ముమ్మిడివరం బల్లగే టు సెంటర్లో వేంచేసి ఉన్న వంశీ త్రిముఖ గణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా

# భారీ అన్న సమారాధన



**ముమ్మిడివరం సెప్టెంబర్ 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

ముమ్మిడివరం బల్లగే టు సెంటర్లో వేంచేసి ఉన్న వంశీ త్రిముఖ గణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం వద్ద ఓం శ్రీ త్రిముఖ గణపతి స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్న సమారాధన జరిగింది ..ఈ కార్యక్రమంలో 2500 మంది పైగా భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు.. ఎందరో భక్తులు వివిధ రూపాలలో ఇచ్చినటువంటి విరాళాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోన వెంకట శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ నాట్రా వంశీకృష్ణ సెక్రటరీ బొక్క వెంకటేశ్వర రావు, ట్రెజరర్ విత్తనాల ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు కోన శ్రీహరి రెడ్డి ,ఏడిద వాసు ,నిచ్చెన కోళ్ల బాబి, కుమ్మోజు క్రాంతి, తాళం సతీష్, పడమట బాబి, చిటికె న ప్రసాద్, నిచ్చెనకొళ్ల కృష్ణారావు, నిచ్చెన కోళ్ల శ్రీను, కాకులు రాధాకృష్ణ, కోన అఖిల్ రెడ్డి., బొక్క సుభాష్ మరియు వందలాది మహిళలు యువకులు పాల్గొన్నారు..

# గణపతి నవరాత్రి ఉత్సవాలు









**ముమ్మిడివరం సెప్టెంబర్ 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

ముమ్మిడివరం ప్రధాన రహదారిపై శ్రీ వరసిద్ధి వినాయకుని ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గణపతి నవరాత్రి ఉత్సవాల అత్యంత వైభవంగా జరిగాయి. నగర పంచాయతీ పరిధి మూడవ వార్డు చింతలమెరక శ్రీ వరసిద్ధి వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిపై చిన్నారులు డ్యాన్సులు, భారీ బాణాసంచా కాల్పులు నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ప్రాంతీయ సమావేశాన్ని

# జయప్రదం చేయండి

**ముమ్మిడివరం సెప్టెంబర్ 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (APGEA) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల విస్తృత సమావేశం ఆదివారం సాయంత్రం, అమలాపురంలో జిల్లా అధ్యక్షులు కే. మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పి. గిరి ప్రసాద్ వర్మ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏళ్ల మోహన్ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశాన్ని ప్రారంభించిన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏళ్ల మోహన్ రావు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఞూ+జూూ రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ గారి నాయకత్వంలో సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగుల పదోన్నతులు, పని ఒత్తిడి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సంఘం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం LCDC సర్వేలో ఊా విధానం ద్వారా ANMలపై పెరుగుతున్న పని ఒత్తిడి పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో Grade-III ANMలుగా పదోన్నతులు పొందిన అనంతరం 22 మంది ఞచీవీలను పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలకు పంపించడం, వారు తమ పాత స్థానాలకు తిరిగి రావాలని కోరుతున్నప్పటికీ ఎదురవుతున్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ గారు సెప్టెంబర్ 23న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వీర పాండ్యన్ గారు, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ చక్రధర్ బాబు గారు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

కోనసీమ జిల్లా APGEA అధ్యక్షులు కే. మల్లేశ్వరరావు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నాయకత్వాల సమన్వయంతో తాడేపల్లిగూడెం కేంద్రంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ప్రాంతీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి APGEA రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ గారు అధ్యక్షత వహించనున్నారని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారిని ఆహ్వానించి ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

కోనసీమ జిల్లా APGEA కార్యదర్శి మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో 143 జీవో కీలక అంశంగా ఉందన్నారు. ఉద్యోగులు ఎవరో వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని ఎదురుచూడకుండా, నవంబర్‌లో తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న ప్రాంతీయ సమావేశానికి



పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా తమ వాణిని వినిపించాలని పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా APGEA అధ్యక్షులు పి. గిరి ప్రసాద్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో చైతన్యవంతమైన ఉద్యోగ ఉద్యమ చరిత్ర కలిగిన కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు APGEAతో కలిసి ముందుకు వస్తే అనేక సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదిక ఏర్పడుతుందన్నారు. తూర్పుగోదావరి, కాకినాడ, ఏలూరు, కోనసీమ, పోలవరం ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులను తాడేపల్లిగూడెం ప్రాంతీయ సమావేశానికి తరలించేందుకు జిల్లా స్థాయిలో విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రత్యేకంగా ANMల సమస్యల పరిష్కారం, సచివాలయాల్లో పనిచేస్తున్న ఞచీవీలను తిరిగి వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకురావడం, ఉద్యోగులకు రావాల్సిన హక్కులు మరియు పదోన్నతుల పరిరక్షణ వంటి అంశాలపై రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వంతో బలంగా చర్చించేందుకు ఈ ప్రాంతీయ సమావేశం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ తప్పనిసరిగా తాడేపల్లిగూడెం ప్రాంతీయ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా APGEA కార్యదర్శి జకరయ్య మాట్లాడుతూ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కూడా ఞూ+జూూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై కూడా సంఘం నికరంగా పోరాడుతోందని తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా ANMs అసోసియేషన్ నాయకులు చింతల సీతారాఘవులు మాట్లాడుతూ, APGEA ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్ర ప్రభుత్వ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ూజణజ సర్వేలో ఊా విధానంపై కూడా చర్చ జరిగిందని, సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలకు పంపబడిన ఞచీవీలను వారి పాత స్టేషన్ కేంద్రాలకు తిరిగి తీసుకురావడానికి సంఘం కృషి చేస్తోందన్నారు.

తూర్పుగోదావరి జిల్లా ANM అసోసియేషన్ నాయకురాలు కిరణ్మయి మాట్లాడుతూ, సచివాలయాల్లో పనిచేస్తున్న ANMలను తిరిగి వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. కోనసీమ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు యు. కుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం APGEA చేస్తున్న కృషిని మహిళా ఉద్యోగులు అర్థం చేసుకుని సంఘటితంగా ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో అమలాపురం తాలూకా అధ్యక్షులు పి. కామేశ్వరరావు, కొత్తపేట తాలూకా అధ్యక్షులు జి. సద్గుణరావు, ఉపాధ్యక్షులు గోపతిరాజు సుబ్రహ్మణ్యం వర్మ, ముమ్మిడివరం తాలూకా అధ్యక్షులు గొల్లకోటి ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల నాయకులు కే. ఇందిర, బల్ల మూర్తి, వై. ఆదినారాయణ, పి. అనంత తదితరులు పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న తాడేపల్లిగూడెం ప్రాంతీయ సమావేశానికి కోనసీమ జిల్లాతో పాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని APGEA కోనసీమ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది.

## మెగా సీనియర్ అభిమానుల ఆత్మీయ కలయికలో పాల్గొన్న కూటమి ఎమ్మెల్యేలు అయితా బత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ

**అమలాపురం సెప్టెంబర్ 27 తెలుగు రాష్ట్రం న్యూస్**

ఆదివారం :అమలాపురంలోని ఏ బి సి డి ఫుడ్ కోర్టులో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో నల్లా చిట్టిబాబు, ఏడిద శ్రీను, నల్లా నాయుడుల నిర్వహణలో "మెగా సీనియర్ అభిమానుల ఆత్మీయ వేదిక" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు , పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హాజరై, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 75 మంది సీనియర్ మెగా అభిమానులను ఘనంగా సత్కరించారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి సహకారంతో అందజేసిన ఇన్సూరెన్స్ హెల్త్ కార్డ్సను అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ: "సమాజ సేవలోనూ, అభిమానుల







సంక్షేమంలోనూ మెగాస్టార్ చిరంజీవి పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ముందుంటారు. దశాబ్దాలుగా తమను ఆరాధిస్తూ, సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తున్న సీనియర్ అభిమానుల ఆరోగ్యం, భద్రత కోసం హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందించడం ఎంతో అభినందనీయం. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి అనేక సేవా కార్యక్రమాలతో పాటు, తమను నమ్ముకున్న అభిమానులకు ఎల్లవేళలా అండగా నిలవడం వారి గొప్పతనానికి నిదర్శనం. 75 మంది సీనియర్ అభిమానులకు ఈ హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం వల్ల వారి కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో కొండంత అండ లభిస్తుంది. అభిమానుల శ్రేయస్సు కోరే ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆశిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయంవంతం చేసిన చిరంజీవి యువత నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను." ఈ కార్యక్రమంలో నల్లా శ్రీధర్, కల్వకొలను తాతాజీ, నల్లా పవన్, నల్లా అజయ్, నల్లా సంజయ్, నల్లా మల్లిబాబు, ఆర్డిఎస్ ప్రసాద్, గుండా బత్తుల తాతాజీ, ఉలిశెట్టి లక్ష్మణరావు, దాట్ల బాబు, గోకరకొండ సాయిధర్, రావి మురళి, షేక్ వల్లి మరియు పెద్ద సంఖ్యలో మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు

## బీసీగర్జన సభకు అమలాపురం నుంచి భారీ సంఖ్యలో బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



**అమలాపురం సెప్టెంబర్ 27 తెలుగు రాష్ట్రం న్యూస్:**

రాజమండ్రిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న 'బీసీ గర్జన' కార్యక్రమానికి అమలాపురం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు... అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర ఆధ్వర్యంలో అమలాపురం హైస్కూల్ సెంటర్‌లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాజమండ్రికి బయలుదేరి వెళ్లారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు,వైసీపీ నేతలు సంసాని బుల్లి నాని, కట్టోజు సన్నయ్య దాసు, అబ్దుల్ ఖాదర్, ఇళ్ల శేషారావు, దొమ్మేటి రాము, భరణకానా బాబు, యుల్లమెల్లి బోసు, వాసంశెట్టి శ్రీనివాసరావు, ముంగర ప్రసాద్, కాండ్రేకుల శ్రీను, దొమ్మేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ కు గురై వ్యవసాయ కూలీ మృతి,,

**పాయకరావుపేట, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,,సెప్టెంబరు 27 :**

మండలంలోని పెదరాంబద్రపురంలో విద్యుత్ షాక్ కు గురై సత్యవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మృతి చెందారు. ఈ దుర్ఘటనకు సంబంధించి పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గేదెల మల్లేశ్వరరావు (60) ఆదివారం అదే గ్రామానికి చెందిన రైతు దాడి గోపికి చెందిన పెదరాంబద్రపురంలోని తమలపాకు తోటలో కూలీ పని నిమిత్తం వెళ్ళారు. మల్లేశ్వరరావు తోటలో తమలపాకులు కోస్తూ ఉండగా ప్రమాదవశాత్తూ ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభంపై నుంచి కరెంట్ వైర్లు తెగిపడి అతడిపై పడ్డాయి. దీంతో మల్లేశ్వరరావు సంఘటనా స్థలంలోలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మహమ్మద్ ఆలీ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుమారుడు గేదెల మనీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మల్లేశ్వరరావు మృతదేహానికి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ఈ సంఘటనపై విద్యుత్ శాఖ జూనియర్ ఇంజనీర్ పోతురాజు అప్పారావు మాట్లాడుతూ... ప్రమాదం జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అయిదు లక్షలు రూపాయలు పరిహారం మంజూరు అవుతుందని తెలిపారు.



## నేడు కాళీపట్నం వెస్ట్ లో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయకర్ పర్యటన

**మొగల్తూరు, సెప్టెంబర్ 27(తెలుగు రాష్ట్రం):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నేడు మధ్యాహ్నం 3 గంటలకు కాళీపట్నం పడమర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కాళీపట్నం-- కృష్ణాజిల్లా గొల్లపాలెం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహిస్తారని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలుఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు



తెలుగురాష్ట్రం దినపత్రిక
పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
అమలాపురం
ఆగస్టు 28
సోమవారం 2026


### 1భాగ పరిష్కారాలు కింద కచ్చితంగా ఉన్నప్పటికీ

## ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మమ్మల్ని బెదిరిస్తున్నాడు



**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 27:-**

ఆరిపుల్లా జేజబ్బ (మాబు సాబ్, అలాగే జిలాని భాష, జాకీర్ హుస్సేన్, షబ్బీర్, బాబుల్లా జేజబ్బ ఇబ్రహీం సాబ్ ) భాగ పరిష్కారం కింద 1982లో ఉండే ఆస్తిలో సగభాగం ఒకరికి మాబు సాబ్ మరియు ఇబ్రహీం సాబ్ అన్నదమ్ములు అయినందువల్ల సగభాగం ఒకరికి అంటే ఆరిపుల్లా జేజబ్బకు సగభాగం కింద సగం పోయింది.. మిగతా సగంలో వీళ్లకు నలుగురికి రహంతుల్లా సాహెబ్,రాజా సాహెబ్, జాఫర్ సాహెబ్ బేగం నలుగురికి భాగాలుగా వచ్చింది. జిలాని భాషా జాకీర్ హుస్సేన్ వీరికి చెందిన భాగం ఆరిపుల్లా ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేసినాడు. ఇంతే కాకుండా 39వ టిడిపి డివిజన్ ఇంచార్జ్ అపర్ణ అయితే నేనే ఈ డివిజన్ ఇంచార్జ్ అని చెప్పి పెత్తనం చెలాయిస్తున్నాడని అక్కడ ప్రజలు చెప్తున్నారు. 2007లో జా కి ర్ హుస్సేన్ జిల్లాని అక్క ద్వారా ఇది రిజిస్ట్రేషన్ అయింది. మా పరిస్థితులు బాగా లేనందువల్ల 2025లో జరీనాకు అమ్మినాము. జరీనా వాళ్లు కార్పొరేషన్ కు పోయి మాకు ఈ స్థలం రిజిస్టర్అయింది మాకు పన్ను పేపర్ ఇవ్వండి అని అడిగితే వాళ్లు వచ్చి చూసి ఈ డోర్ నెంబర్ ముందే ఆరిపుల్లా భార్య పేరుతో అసెస్మెంట్ నంబర్ ఇచ్చున్నామని అని ఆరు నెలల తర్వాత సచివాల సిబ్బంది వచ్చి చెప్పారని వారు తెలిపారు. ఆరిపుల్లా భార్యతో ఉండే డాక్యుమెంట్ జిరాక్స్ చూపించినారు. జరీనా ఆమెకు చెందిన స్థలం ఎవరికి అమ్మలేదని చెబుతున్నారు. సచివాలయం సిబ్బంది ఇచ్చిన డాక్యుమెంట్స్ తీసుకొని సబ్ రిజిస్టర్ అర్బన్ కి వెళ్లి ఈసీ అప్లై చేసినాము. అందులో జిలాని, జాకీర్ హుస్సేన్, జరీనా, పేరుతో అన్ని ఈసీలో వచ్చినాయి.దానికి చెందిన ఆరిపుల్లా భార్య పేరుతో నకళ్ళు దాని లింకు డాక్యుమెంట్లు తీసాము. అది పరిశీలించగా కూడా 2025 లో ఆరిపుల్లా భార్యపేరుతో ఆరిపుల్లా రిజిస్టర్ చేసి ఇచ్చినాడు. ఆరిపుల్లాకు ఏ విధంగా వచ్చింది అని చూడగా అతని పెద్దన్న అయినటువంటి మౌలా ( మెంటలి డిజేబుల్ డ్ పెన్షన్ హోల్డర్ ) అనే అతనితో రాసి ఇచ్చినట్లు డాక్యుమెంట్ సృష్టించినాడు. అతని అన్నకు ఎక్కడి నుంచి వచ్చింది అని చూడగా 2020లో ఎమ్మార్వో అనుబంధం ఇచ్చినాడని డాక్యుమెంట్లో పొందుపరిచి రిజిస్టర్ చేసినట్టు తెలిపాడు. మా పెద్దల ఆస్తిని ఎమ్మార్వో 2020లో ఏ విధంగా ఇచ్చినాడు మాకు తెలియడం లేదు. ఇది మా పెద్దల ద్వారా సంక్రమించిన ఆస్తి అంతేకాకుండా ఆరిపుల్లా తండ్రి ఇల్లు కట్టుకుంటా ఉండి మా భాగం పక్కనే ఉన్నందువల్ల వల్ల ఇరువురు బంధువులు కాబట్టి రాసి గోడ కట్టుకుందాం అని జిలాని జాకీర్ హుస్సేన్ అన్నదమ్ములైన మాకు విజ్ఞప్తి చేసి తెలిపారు. దానికి మేము సమ్మతించి రాసి గోడ కట్టుకోవడానికి ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్ చేయించుకొని 6000 రూపాయలు ఇచ్చి రాసి గోడ హక్కులు ఇరువురము అగ్రిమెంట్ ద్వారా 2001లో పొందినాము. అయితే వాళ్లకు సంబంధించిన స్థలం ఉండి ఉంటే ఆరిపుల్లా తండ్రి రాజా సాబ్ ఏ విధంగా రాసి గోడకు 6000 డబ్బులు తీసుకుని ఎందుకు రాసిస్తాడు. ఆస్తులు మాకు సంబంధించింది కాబట్టి మా దగ్గర డబ్బులు తీసుకుని వ్రాసి ఇచ్చినాడు. ఆరిపుల్లా ఈ స్థలంపై కోర్టుకు వెళ్లి కోర్టులో వేయడం జరిగింది. ఇది ఈ అంశం కోర్టులో ఉంది. అయితే ఎక్కడపడితే అక్కడ మాతో ఆరిపుల్లా గొడవకు రావడం పోలీస్ స్టేషన్కు వెళ్లి మమ్మల్ని చాలా ఇబ్బంది పెడుతున్నాడని వారు తెలిపారు. ఆరిపుల్లా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని మా స్థలాన్ని అతను స్థలంగా బెదిరిస్తూ వస్తున్నాడు. అంతేకాకుండా ఆరిపుల్లా చేసిన రెండు రిజిస్ట్రేషన్లు మూడు నెలల వ్యవధిలో రెండు డాక్యుమెంట్లు సృష్టించి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నాడు. కాబట్టి సంబంధిత అధికారులు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామని వారు తెలిపారు. ఆ వీధిలో ఎవరిని విచారించిన ఈ స్థలం మాకు చెందింది అని చెబుతారని అక్కడున్న పెద్ద మనుషులు కూడా చెప్తారని వారు మీడియాకు తెలిపారు.(ఈ స్థలం గురించి మా పత్రికకు సమాచారం ఇచ్చినవారు షేక్ జరీనా భాను షేక్ షబ్బీర్ షేక్ జిలాని షేక్ జాకీర్ హుస్సేన్ )

## మన కడపలో ఇప్పుడు లిస్కైలబాన్ కేఫ్

**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప 27:-**



కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో, ఎస్పీ బంగ్లా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కైలబాన్ కేఫ్ ను మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఉమైర్ ప్రారంభించారు. స్కైలబాన్ కేఫ్ అధినేత అస్లం గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన అంజాద్ భాష కేఫ్ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కైలాబాన్ ఫౌండర్ బి అస్లాం ఖాన్, ఫౌండర్ బి అక్రమఖాన్, కో ఫౌండర్ అనిస్ ఫాతిమా, మరో కో ఫౌండర్ ఆయేషా ంఱుంఎఱను, షఫీ దాసరి శివప్రసాద్, తోటకృష్ణ,జమీల్, నాయకులు యూనోస్, మొహమ్మద్ అలీ, కేఫ్ నిర్వాహకులు, సిబ్బంది, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ వైసిపి కార్పొరేటర్



**కడప తెలుగు రాష్ట్ర ప్రతినిధి సెప్టెంబర్ 27:-**

నగరంలోని ఐఎంఎ హాల్ లో వైఎస్ఆర్సిపి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు నాగమల్లిక ఆమె భర్త బండారు శివకేశవ ఆదివారం భారతీయ జనతా పార్టీలో 120 మందితో కలిసి చేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు జంగటి వెంకట సుబ్బారెడ్డి పార్టీ కండువా వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలం చిన్నప్పటి నుంచి నాకు ఉంది అని శివ కేశవ తెలిపారు. అంజద్ భాష రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు నాకోసం పార్టీలో చేరమని అడిగితే మీరు ఉన్నంతవరకు మీ అంబటి వస్తాను మీరు ప్రజాసేవలో లేకపోతే తిరిగి మాతృ పార్టీలోకి వస్తానని అప్పుడే చెప్పానని తెలిపారు. ఇప్పుడు అంజద్ భాషను ప్రజలు తిరస్కరించడం జరిగింది అన్నారు. బిజెపిలో చేరడం వలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిలో భాగంగా భారత్ కార్యక్రమంలో నా వంతు సహాయ సహకారాలు పార్టీ అందిస్తారని తెలిపారు వచ్చే స్థానిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పార్టీని గెలిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వంగల శశిభూషణ్ రెడ్డి, చేకూరి శారద, కోడూరు మల్లికార్జున,ప్రవీణ్ కుమార్,బాలకృష్ణ యాదవ్,జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టి హోదా కల్పించాలి.

**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 27:-**




దేశంలోని వడ్డెర కులస్తులకు ఎస్టి హోదా కల్పించాలని ఆదివారం నగరంలోని బీసీ భవన్ నందు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఓర్సు బాలకొండయ్య ఆధ్వర్యంలో జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ వడ్డెర సంఘం నాయకులు బత్తుల వెంకటేశ్వర మౌర్య పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన వర్గాల్లో వడ్డెర సంఘం ఒకటి అని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అయినప్పటికీ వడ్డెర సంఘము కులస్తులు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో సమ సమాజ స్థాపన కొరకై అన్ని వర్గాలను రాజకీయంగా ఎదగడానికి రాజ్యాంగము రిజర్వేషన్ కల్పించింది అన్నారు. ఆర్థికంగా వెనుకబడియున్న వడ్డెర సంఘస్తులను ఎస్టి హోదాను కల్పించి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు లక్షల ప్రజలతో త్వరలోనే విజయవాడ నందు వడ్డెర కులస్తులతో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి వెంకటసుబ్బయ్య, దేరెంగుల వెంకటసుబ్బయ్య, కొండేటి సుధాకర్, మంజుల రామకృష్ణ, ఓర్సు వీర భాస్కర్ ,ఓర్సు భవాని శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ పర్యాటక దినోత్సవంలో

# మీడియాకు ప్రాధాన్యం ఎక్కడ?

- ఇన్ఫ్లుయెన్సర్లకు ప్రత్యేక ఆతిథ్యం!
- పాత్రికేయులకు చివరి నిమిషంలో ఆహ్వానం!
- ప్రశ్నించిన రాజమండ్రి పాత్రికేయులు
- ప్రచారం కోసం మీడియాను వాడుకుంటారా?
- ప్రభుత్వ కార్యక్రమాలు ఆహ్వానం ఉండదా





**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ప్రకృతి అందాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజునే పాత్రికేయులకు ఇచ్చిన ప్రాధాన్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు ముందస్తు ఆహ్వానం, ప్రత్యేక ఆతిథ్యం కల్పించినట్లు సమాచారం ఉండగా.. వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లే పాత్రికేయులకు మాత్రం చివరి నిమిషంలో సమాచారం అందడంపై మీడియా వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంజీరా హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్లకు అరటి ఆకులో భోజనాలతో ప్రత్యేక ఆతిథ్యం ఏర్పాటు చేసినట్లు సమాచారం. పర్యాటక రంగాన్ని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంలో ఇన్ఫ్లుయెన్సర్ల పాత్రను తక్కువగా చూడాల్సిన అవసరం లేదు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలను వార్తల రూపంలో ప్రజలకు చేరవేసే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు కూడా సముచిత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




**ప్రచారం కావాలంటే మీడియా.. ఆహ్వానం మాత్రం చివర్లోనా?**

ప్రభుత్వ శాఖలు నిర్వహించే కార్యక్రమాలపై ప్రజలకు సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. పర్యాటక శాఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పర్యాటక ప్రాంతాల మౌలిక వసతులు, కొత్త పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ విధానాలు ప్రజలకు చేరాలంటే మీడియా అవసరం అనివార్యం. అలాంటి మీడియా ప్రతినిధులకు కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే సమాచారం ఇవ్వడం సాధారణంగా పాటించాల్సిన విధానంగా ఉండాలి. అయితే సాయంత్రం నిర్వహించిన సమావేశానికి "గుర్తింపు కార్డులు ఉన్న పాత్రికేయులందరూ రావచ్చు" అంటూ సాయంత్రం 5.54 గంటల సమయంలో ఐ ఎన్ పి ఆర్ గ్రూపులో ఆహ్వానం . ఇప్పటికే ఇతర వార్తా కార్యక్రమాల్లో ఉన్న మీడియా ప్రతినిధులు అంత తక్కువ సమయంలో కార్యక్రమానికి ఎలా చేరుకోగలరన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది.

**ఇన్ఫ్లుయెన్సర్లకు వ్యతిరేకం కాదు.. మీడియాకు సముచిత గౌరవం కావాలి**

ఇక్కడ ప్రధాన ప్రశ్న ఇన్ఫ్లుయెన్సర్లను ఆహ్వానించడంపై కాదు. సోషల్ మీడియా ప్రచారానికి వారిని వినియోగించుకోవడంలో తప్పేమీ లేదు. కానీ అదే సమయంలో జర్నలిస్టులను కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములుగా పరిగణించాల్సిన బాధ్యత సంబంధిత శాఖపై ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒకవైపు కార్యక్రమానికి ప్రత్యేక ఆతిథ్యం, మరోవైపు వార్తా మాధ్యమాలకు చివరి నిమిషంలో ఆహ్వానం ఇవ్వడం వల్ల "ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియాకు నిజంగా ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు?" అనే ప్రశ్న ముందుకు వస్తోంది.

**జర్నలిజం కేవలం ఫొటో కోసం కాదు**

పాత్రికేయుడు ఒక కార్యక్రమానికి వెళ్లి ఫొటో తీసి వార్త ప్రచురించే వ్యక్తి మాత్రమే కాదు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా? ప్రజలకు ప్రయోజనం కలుగుతోందా? ప్రభుత్వ నిధులు ఎలా వినియోగిస్తున్నారు? పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? పర్యాటకుల సమస్యలు ఏమిటి? అనే అంశాలను ప్రశ్నించి ప్రజల తరఫున అధికారులను నిలదీసే బాధ్యత కూడా మీడియాదే. ప్రభుత్వ శాఖల కార్యక్రమాలకు మీడియా కవరేజీ అవసరమైనప్పుడు పాత్రికేయులను కేవలం చివరి నిమిషంలో గుర్తు చేసుకోవడం సరైన పద్ధతేనా? అన్నది సంబంధిత అధికారులు ఆలోచించాల్సిన అంశం.

**ప్రభుత్వాన్ని పరిశీలించే మీడియాను గౌరవించాలి**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం, ప్రజలు, మీడియా మధ్య సంబంధం ఎంతో కీలకం. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు.. అవసరమైనప్పుడు ప్రభుత్వ పనితీరును ప్రశ్నించడం కూడా మీడియా బాధ్యత. అందుకే ప్రభుత్వ శాఖలు మీడియాను కేవలం "కవరేజీ కోసం" కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగస్వామిగా చూడాల్సిన అవసరం ఉంది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక రంగాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని పిలుపునిచ్చే కార్యక్రమంలోనే స్థానిక పాత్రికేయులకు ఆహ్వానం చివరి నిమిషంలో అందడం చర్చనీయాంశంగా మారింది. ఇన్ఫ్లుయెన్సర్లకు ఆతిథ్యం ఇవ్వడాన్ని ప్రశ్నించడం కాదు.. పాత్రికేయులకు ఎందుకు ముందస్తు సమాచారం ఇవ్వలేదన్నదే ప్రశ్న. జర్నలిజాన్ని బతికించాలంటే.. పాత్రికేయుల వృత్తిపరమైన గౌరవాన్ని కూడా కాపాడాల్సిందే. ఈ వ్యవహారంపై పర్యాటక శాఖ ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాలకు మీడియా ఆహ్వానాల విషయంలో స్పష్టమైన, సమానమైన విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని పాత్రికేయ వర్గాలు కోరుతున్నాయి.

### నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా

# గండికోటలో ఉత్సవాలు ప్రారంభం






**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 27 :-**

ఈరోజు ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా గండికోటలో జమ్మలమడుగు బీసీ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులు తో గండికోటలో ూఔూజఎనూ ఇ=×ఎజు ప్రోగ్రాం ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ మల్లికార్జున గౌడ్ చేత నిర్వహించడం జరిగింది. ఈ బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల చేత పరిసరాల శుభ్రత గురించి తెలియజేసి వారికి అవగాహన కల్పించడం తద్వారా జిల్లా, రాష్ట్ర, దేశ స్వచ్ఛత గురించి తెలియజేయడం జరిగిందని గౌడ్ తెలిపారు. అంతేకాకుండా వారిని సేవా కార్యక్రమంలో భాగం చేసి వారి చేత స్వచ్ఛ కార్యక్రమం చేపించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ భోజన వసతితోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు కూడా మంజూరు చేయడం జరిగిందని ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ మల్లికార్జున గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ మల్లికార్జున గౌడ్, మేనేజర్ రామ్ కుమార్ మరియు గండికోట హరిత టూరిజం సిబ్బంది పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొన్నారు.





### కొండలమ్మ అమ్మవారిని

## దర్శించుకున్న న్యాయమూర్తులు



**గుడ్లవల్లేరు, సెప్టెంబర్ 27 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):**

మండల పరిధిలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం నాడు సుమారు 15,000 పైగా భక్తులు దర్శించుకున్నారు.అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొన్నారు . శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు వడ్లమూడి రవీంద్ర బాబు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించినారు. కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్సై కొండపల్లి సురేష్ మరియు వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిదులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జగడం సుమతి వారి కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారిని దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . గుడివాడ ఆడిషన్ సివిల్ జడ్జ్ శ్రీమతి అరుంధతి మరియు మచిలీపట్నం ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ ఎం డి రెహమతుల్ల కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వారిని దేవస్థానం సిబ్బంది మరియు అర్చక స్వాములు స్వాగతం పలికి అమ్మవారి కి విశేషమైన పూజలు చేయించి శేషవస్త్రంతో సత్కరించి వారికి శ్రీ అమ్మవారి చిత్రపటాన్నిమరియు ప్రసాదములను అందజేసినట్లు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు మరియు దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్ తెలియజేసారు.

### వంగవీటి మోహన రంగా విగ్రహం

## తొలగింపు దుర్మార్గం

### కొత్తపల్లి రమేష్ నాయుడు



**మొగల్తూరు సెప్టెంబర్ 27 (తెలుగు రాష్ట్రం):**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం ఉండ్రాజవరంలో వంగవీటి మోహన్ రంగవిగ్రహం తొలగింపుపై జాతీయ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహాన్ని తొలగించడం చాలా బాధాకరం. అన్ని కులాలకు సమన్యాయం చేసే మనసుతో కలిసిన స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా అన్ని సామాజిక వర్గాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అలాంటి వ్యక్తి ఆశయాలు కు అనుగుణంగా వారి అభిమానులు తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని పోలీసు వ్యవస్థ ద్వారా తొలగించడం ఆ సంఘటనపై మాట్లాడిన వ్యక్తులను లాఠీచార్జి చేసి కొట్టడం దౌర్జన్యం చేయటం మోహన్రంగా గారి కుమార్తె ఆశ కిరణ్ పై కూడా దౌర్జన్యం చేయటం హేయమైన చర్యగా జాతీయ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ నాయుడు ఖండించారు. ఏ విగ్రహానికి రూల్స్ ఉండవు రంగా గారి విగ్రహానికి రూల్స్ అడ్డు వస్తాయా. సెన్సిటివ్ విషయాన్ని సున్నితంగా పరిష్కరించాలి గాని మనోభావాలు దెబ్బ తినేలా చేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. నాలుగు దశాబ్దాలుగా వంగవీటి మోహన రంగాను కొలుస్తున్న అభిమానులు ఈ సంఘటనపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని కొత్తపల్లి రమేష్ నాయుడు డిమాండ్ చేశారు.



# గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## పోలవరం జిల్లా డీ సీ హెచ్ ఎస్ :డా. కె సాంబశివరావు





**కూనవరం సెప్టెంబర్ 27 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

పోలవరం జిల్లా, కూనవరం మండలం, పూతలగుట్ట గ్రామం,తుపాను, వరదల మూలంగా ఇబ్బందులు పడకుండా ముందస్తూ వైద్య సేవలు అందించేందుకు కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ కి తరలించిన గర్భిణీ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పోలవరం జిల్లా డీ సీ హెచ్ ఎస్ డా. కె సాంబశివరావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన కోతులగుట్ట సీ హెచ్ సీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి ఆసుపత్రి కి వచ్చిన గర్భిణీ లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందుబాటులో గైనకాలంజస్టు ను నియమించడం జరిగిందని తెలిపారు. వీరికి రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. అనంతరం వరరామచంద్రాపురం మండలం ఒడ్డిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల దుర్గా భవాని అనే మహిళ విద్యుత్ షాక్ కు గురై కోతులగుట్ట సీ హెచ్ సీ లో వైద్యం పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి ని అయన అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే మండలం ఉమ్మడివరం కు చెందిన నరేష్ అనే యువకుడు పాము కాటుకు గురై చికిత్స పొందు తున్న ఆ యువకుడి ఆరోగ్య పరిస్థితి ని కూడా అడిగి తెలుసు కున్నారు. ఈ ఇద్దరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు, గైనకాలజిస్ట్ డా శశికళ, డా. తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బొజ్జి, వైద్య సిబ్బంది పలీనా, రాజేశ్వరి, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ కె. రమేష్, జై. శ్రీనివాస రెడ్డి, రవితేజ రెడ్డి, బాలరాజు, అమరావతి జీవన్,తదితరులుపాల్గొన్నారు.

## ముత్యాలపల్లిలో వైభవంగా.. గణేష్ గ్రామోత్సవం

**మొగల్తూరు సెప్టెంబర్ 27 (తెలుగు రాష్ట్రం):**

పశ్చిమగోదావరి జిల్లామొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని (పాత రేవు దగ్గర) మరియు జాతీయ రహదారి నుండి పేరుపాలెం వెళ్లే రహదారిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయములో వినాయక చవితి 41వ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని 14వ రోజులు భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు పూజలు అందుకున్న స్వామి వారిని ఆదివారం నిమజ్జనానికి భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. బ్యాండ్ మేళం, డప్పుల కళాకారులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని ఊరేగించే వాహనం పువ్వులు అలంకారంతో భక్తులను ఆకట్టుకుంది. గ్రామంలో భక్తులు స్వామివారికి పళ్ళు పలారాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సిద్ధి వినాయక కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు నిర్వహించారు.





# వరద పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పర్యటించిన ప్రాజెక్ట్ అధికారి

## వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలా సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి



**ం కూనవరం సెప్టెంబర్ 27( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

గోదావరి, శబరి నదుల వరద పరిస్థితులను ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ చింతూరు శ్రీ శుభం నోఖ్వాల్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూనవరం వంతెన వద్ద గోదావరి--శబరి నదుల సంగమ ప్రాంతంలో వరద ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని, కూనవరం మండల స్థాయి బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందిని అప్రమత్తం చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి కన్నాయిగూడెం నుంచి చింతరేగుపల్లి బ్లాక్ పాయింట్ వరకు పర్యటించి, బ్లాక్ పాయింట్ వద్ద దేశీ పడవల లభ్యతను పరిశీలించారు. వరద పరిస్థితుల్లో రవాణాకు ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా తరలించేందుకు అవసరమైన పడవలు, ఇతర సహాయక వనరులు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందించేందుకు చర్యలు చేపట్టామని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. కంది పప్పు, పామాయిల్, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను ఒకటి లేదా రెండు రోజుల్లో వరద ప్రభావిత ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వరద పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే గ్రామస్థాయి లేదా మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

వరద పరిస్థితులకు సంబంధించిన సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు:

డివిజనల్ కంట్రోల్ రూమ్:
9490026397, 8121729228

కూనవరం మండలం:
9652814712

వీఆర్ పురం మండలం:
8008100892

చింతూరు మండలం:
9492527695

ఎటపాక మండలం:
8332085268, 9247249818

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా వరద నీటిలోకి వెళ్లరాదని, అధికారుల సూచనలు పాటించాలని అధికారులు సూచించారు. వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు జిల్లా, డివిజన్, మండల మరియు గ్రామస్థాయి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక యూనిట్--1 ఎస్‌డీసీ జి. బాలకృష్ణ, కూనవరం యూనిట్--2 ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, వీఆర్ పురం యూనిట్--2 ఎస్‌డీసీ అంజనేయులు, వీఆర్ పురం తహసీల్దార్ సరస్వతి, ఎటపాక సీఐ కృష్ణ, వీఆర్ పురం ఎస్ఐ షేక్, కూనవరం ఎస్ఐ రామకృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతం పెంచితే ప్రజాధనం వృధా అవుతుందా

- మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు పట్ల అగ్రహం
- కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన వాళ్ళకి ఇదేనా ప్రభుత్వం ఇచ్చే గౌరవం



**అమరావతి,సెప్టెంబర్ 27 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**

ఎంతో కాలంగా వైద్య ఆరోగ్య శాఖ లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులును క్రమబద్ధీకరించాలని కోరుతూ అప్పటి వరకు వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని మాకు న్యాయం చేయాలని అడిగితే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజా ధనం వృదచేయకూడదని ప్రజలకు జవాబుదారీతనం గా ఉండాలని మాట్లాడటం మా ఉద్యోగులను అవమాన పరచడమే అని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది .నిరంతరం రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో అత్యవసర సేవలు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన వారు ఇలా మాట్లాడటం వలన ఉద్యోగుల మనోభావాలు దెబ్బతింటాయని దశాబ్దకాలాలు గా కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు వారి సర్వీసు, వయస్సు అయిపోతుంటే జీవితకాలం కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగించడం మీకు న్యాయమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లకు చెల్లించడానికి సొమ్ములు వున్నాయి.. ఎన్నో ఏళ్ల తరబడి పని చేసి ప్రజలు ప్రాణాలు కాపాడుతున్న మాకు ఇవ్వడానికి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందా అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.గత 4 నెలల నుండి విధులు ఆటంకం కలగకుండా శాంతియుతం గా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే చర్చల పేరుతో కాలయాపన చేయడం తో పాటు ఉద్యోగుల ముఖ్యమైన 5 డిమాండ్ లపై సరైన స్పష్టత ఇవ్వకపోవడం పై ఉద్యోగులలో అనేక రకాల అపోహలకు కారణం అవుతుందని ప్రభుత్వం 30 రోజుల గడువు ఇచ్చి ఇంతవరకు తమ సమస్యల పై ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోకపోవడం వలన ఉద్యోగులు అందరు కూడా అయోమయంగా ఉన్నారని , ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఉద్యోగులలో 80 శాతం ఉద్యోగులు కాంట్రాక్ట్ వ్యవస్థ లో ఉన్నవారే ఉన్నారని మిగిలిన 20 శాతం మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారని,వచ్చే 5 నుండి 10 సంవత్సరాలలో వాళ్ళు అందరు పదవిరమణ చేస్తే వైద్య ఆరోగ్య శాఖలో మొత్తం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మాత్రమే ఉంటారని అన్నారు. ఇలాంటి పరిస్తితిలో తర్వాత వచ్చే పారామెడికల్ స్టూడెంట్స్ అందరు కూడా మమ్మల్ని చూస్తున్నారని తర్వాత మన వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం కోసం వచ్చే వారు తగ్గిపోతారని, వైద్య ఆరోగ్య శాఖలో వెళ్తే జీవితకాలం కాంట్రాక్ట్ విధానంలోనే పనిచేయాల్సి వస్తుందన్న ఆలోచన తో ఎవరు ముందుకు రారని, భవిష్యత్ లో ఆంధ్ర ప్రదేశ్ లో పారామెడికల్ వ్యవస్థ మొత్తం నాశనం అయ్యే పరిస్తితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలో శాశ్వత నియామకాలు చేపట్టకపోవడం తో ఇతర దేశాలకు వలస వెళ్లి అక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇదే కాంట్రాక్ట్ వ్యవస్థ ను ప్రభుత్వం కొనసాగిస్తే పారామెడికల్ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంటుంది.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధకరించాలని వారు కోరుతున్నారు. అక్టోబర్ 3వ తేదీలోగా ప్రభుత్వం నుండి ఎలాంటి నిర్ణయం రాకపోతే ఉద్యోగులు రోడ్డు మీదకు వచ్చే పరిస్తితి వస్తుందని తెలియజేశారు. ఇప్పటి వరకు శాంతియుతంగా ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టారని,అక్టోబర్ 3వ తేది తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిజేస్తున్నారు , మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం వలన ఉద్యోగులు ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని మా భవిష్యత్ కి బరోసా కోసమే మేము చేయాల్సి వస్తుందని ప్రకటించారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ వారు పిలుపు నిచ్చారు.






# కోహ్లీ, గిల్ సెంచరీల మోత..

## తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ

- తొలి వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం
- అజేయ సెంచరీతో కదం తొక్కిన విరాట్ కోహ్లీ
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత శతకం
- వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ
- వెస్టిండీస్ బ్యాటర్ జస్టిన్ గ్రీవ్స్ సెంచరీ వృథా



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ (139 నాటౌట్), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110) శతకాలతో చెలరేగడంతో 296 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 41.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ అరుదైన మైలురాయిని అందుకోవడంతో పాటు, తన వన్డే కెరీర్‌లో 54వ శతకాన్ని నమోదు చేశాడు. తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ (62) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ (101) అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. ఆఖర్లో అమీర్ జంగూ (58 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో విండీస్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 40 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీశాడు. అనంతరం 296 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు రోహిత్ శర్మ (32) వేగవంతమైన ఆరంభం ఇచ్చాడు. అతను ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 151 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు. గిల్ 108 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్సర్‌తో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కోహ్లీ తన విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్సర్లతో 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే సెప్టెంబర్ 30న గౌహతిలో జరగనుంది.

### కోహ్లీ అరుదైన రికార్డు

ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో భారత బ్యాటర్‌గా, ప్రపంచంలో రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (18,426) మాత్రమే అతని కంటే ముందున్నాడు. అయితే, సచిన్ 377 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని అందుకొని అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు.

# వన్డేల్లో కోహ్లీ సరికొత్త చరిత్ర..

## సచిన్ రికార్డు బద్దలు!

- వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగులు సాధించిన కోహ్లీ
- 303 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత.. సచిన్ రికార్డు బ్రేక్
- విండీస్‌తో తొలి వన్డేలో అరుదైన మైలురాయి అందుకున్న విరాట్
- కోహ్లీ, గిల్ అద్భుత భాగస్వామ్యం.. భారత్ పటిష్ట స్థితి



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. తిరువనంతపురం వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం. కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించగా, సచిన్ ఈ మార్కును చేరుకోవడానికి 377 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. ఈ గణాంకాలు కోహ్లీ నిలకడకు, అసాధారణ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ రన్ మెషీన్ ఖాతాలో వన్డేల్లో మొత్తం 54 సెంచరీలు కూడా ఉన్నాయి. ఓవరాల్ గా వన్డే క్రికెట్ లో అత్యధిక పరుగుల జాబితాలో కోహ్లీ రెండోస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో సచిన్ 452 ఇన్నింగ్స్‌లలో 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు.

### రికార్డుల పరంపర

కోహ్లీకి రికార్డులు బద్దలు కొట్టడం కొత్తేమీ కాదు. వన్డేల్లో అత్యంత వేగంగా 8,000, 9,000, 10,000, 11,000, 12,000, 13,000, 14,000 పరుగులు పూర్తి చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. ముఖ్యంగా 9,000 నుంచి 10,000 పరుగులకు చేరడానికి కేవలం 11 ఇన్నింగ్స్‌లు మాత్రమే తీసుకోవడం విశేషం.

### సెంచరీల కింగ్

2023 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో సచిన్ టెండూల్కర్ 49 సెంచరీల రికార్డును బద్దలు కొట్టిన కోహ్లీ.. తన 50వ వన్డే సెంచరీని నమోదు చేశాడు. ప్రస్తుతం 54 సెంచరీలతో వన్డేల్లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాడిగా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ ఫార్మాట్‌లో మరే ఇతర బ్యాటర్ 35 సెంచరీలు కూడా పూర్తి చేయలేదు.

### టాప్ బ్యాటర్ల జాబితా

వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ (18,426) అగ్రస్థానంలో ఉండగా, కోహ్లీ (15,000లి) రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. వీరి తర్వాత శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర (14,234), రికీ పాంటింగ్ (13,704), సనత్ జయసూర్య (13,430) ఉన్నారు.

### భవిష్యత్ ప్రణాళికలు

ప్రస్తుతం 37 ఏళ్ల వయసులో ఉన్న కోహ్లీ, దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న వచ్చే ఏడాది ప్రపంచకప్‌ను తన చివరి మెగా టోర్నమెంట్‌గా ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఫామ్ కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బద్దలు కావడం ఖాయం. ఇక నేటి మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు జస్టిన్ గ్రీవ్స్ (101) అద్భుత శతకంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లతో రాణించి విండీస్ స్కోరుకు కళ్లెం వేశాడు. అనంతరం 296 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్, రోహిత్ శర్మ (32) వికెట్‌ను త్వరగానే కోల్పోయినా, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (66 బ్యాటింగ్), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (96 బ్యాటింగ్)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ అద్భుతమైన సమన్వయంతో ఆడుతూ ఇప్పటికే 121 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గిల్ శతకానికి చేరువలో ఉండగా, కోహ్లీ దూకుడుగా ఆడుతూ జట్టును విజయ తీరాలకు చేర్చే పనిలో నిమగ్నమయ్యాడు. ప్రస్తుతం భారత్ పటిష్ట స్థితిలో ఉండగా, కోహ్లీ రికార్డు సాధించడం అభిమానులకు రెట్టింపు ఆనందాన్ని ఇస్తోంది.

# చివరి వరల్డ్ కప్.. ఫైనల్‌పై ఓ కల..

## తీరని కోరికను బయటపెట్టిన కోహ్లీ

- 2027 వన్డే ప్రపంచకప్ తనకు చివరిదన్న విరాట్
- ఫైనల్లో ఛేజింగ్ చేస్తూ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాలన్నదే తన కల అని వెల్లడి
- వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు గెలుపే ముఖ్యమని తెలిపిన కోహ్లీ
- 2023 ఫైనల్ ఓటమి నేపథ్యంలో ఈసారి కప్ గెలవాలన్నదే ప్రేరణ అని వ్యాఖ్య



భారత స్టార్ క్రికెటర్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ తన కెరీర్‌కు సంబంధించి ఒక కీలక ప్రకటన చేశాడు. 2027లో జరగబోయే వన్డే ప్రపంచకప్పే తనకు చివరిదని స్పష్టం చేశాడు. ఆ టోర్నీ ఫైనల్‌కు సంబంధించి తనకున్న ఒక పెద్ద కలను కూడా అభిమానులతో పంచుకున్నాడు. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ కోహ్లీ ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. "నాకు ఇదే చివరి ప్రపంచకప్. నా సర్వశక్తులు ఒడ్డి ఆడటానికి ఇదే నాకు అతిపెద్ద ప్రేరణ. ఎలాగైనా కప్ గెలవడమే మా లక్ష్యం. దాని కోసం ఏం చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను" అని కోహ్లీ చెప్పాడు. తన చిరకాల కలను వివరిస్తూ, "ఫైనల్లో ఛేజింగ్ చేస్తూ మ్యాచ్‌ను గెలిపించే ఇన్నింగ్స్ ఆడాలన్నది నా కల. అది జరిగితే అద్భుతం. ఒకవేళ అలా జరగకపోయినా, మనం కప్ గెలిస్తే అంతే సంతోషిస్తాను" అని తన మనసులో మాటను బయటపెట్టాడు. వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని కోహ్లీ మాటల్లో స్పష్టమైంది. 2023 ప్రపంచకప్ ఫైనల్లో ఓటమి తర్వాత, జట్టులో ఒక అసంపూర్ణమైన లక్ష్యం మిగిలిపోయిందనే భావన ఉందని కోహ్లీ పరోక్షంగా చెప్పాడు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించిన కోహ్లీ, 50 ఓవర్ల ప్రపంచకప్ తీవ్రతను ప్రత్యేకంగా ప్రస్తావించాడు. విదేశీ గడ్డపై టీ20 స్థాయి ఉత్కంఠతను ఎక్కువ మ్యాచ్‌లలో కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నాడు. 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఈ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2011లో ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన కోహ్లీ, తన చివరి ప్రపంచకప్ ప్రయాణంలో వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టు విజయానికే పెద్దపీట వేస్తున్నాడు. ఈ టోర్నీకి సిద్ధమయ్యే క్రమంలో వెస్టిండీస్‌తో ప్రస్తుత సిరీస్‌తో పాటు మరిన్ని వన్డే మ్యాచ్‌లలో భారత్ ఆడనుంది.

# జపాన్‌లో బుల్లెట్ ట్రైన్ ఎక్కిన టీమిండియా ఆటగాళ్లు..



ఆసియా క్రీడలు 2026లో తమ స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకునేందుకు సిద్ధమైన భారత పురుషుల క్రికెట్ జట్టు, తొలి మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని టీమిండియా శనివారం జపాన్‌లోని అత్యంత వేగవంతమైన బుల్లెట్ ట్రైన్లలో ఒకటైన 'నోజోమి షింకాన్‌సెన్'లో టోక్యో నుంచి నగోయాకు ప్రయాణించింది. ఈ ప్రయాణానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "టోక్యో నుంచి నగోయాకు 'బుల్లెట్' స్పీడ్‌తో ప్రయాణం. ఆసియా క్రీడలు 2026 కోసం టీమిండియా నగోయాకు చేరుకుంది. అంతా పాజిటివ్ వైబ్స్" అనే క్యాప్షన్‌తో భారత క్రికెట్ జట్టు అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోను పంచుకున్నారు. ఈ వీడియోలో ఆటగాళ్లు బుల్లెట్ ట్రైన్ వేగానికి ఆశ్చర్యపోతూ, ప్రయాణాన్ని ఆస్వాదిస్తూ సరదాగా కనిపించారు. ఈ సరికొత్త అనుభవం వారిలో నూతనోత్సాహాన్ని నింపింది. ఆసియా క్రీడల క్రికెట్ పోటీల్లో భాగంగా సోమవారం (సెప్టెంబర్ 28) నిషిన్‌లో జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న భారత్.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లతో పాటు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ కీలక పోరుకు ముందు ఆటగాళ్లు మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ఈ ప్రయాణం దోహదపడింది. 2023లో హాంగ్‌జౌలో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఇప్పటికే భారత మహిళల జట్టు ఫైనల్‌లో శ్రీలంకపై 147 పరుగుల భారీ తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఇది పురుషుల జట్టుకు మరింత స్ఫూర్తినిస్తోంది. శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్) సారథ్యంలోని ఈ జట్టులో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన భారత స్క్వాష్ క్రీడాకారిణి



ఆసియా క్రీడల్లో భారత స్క్వాష్ క్రీడాకారిణి అనాహత్ సింగ్ చరిత్ర సృష్టించింది. మహిళల సింగిల్స్ విభాగంలో రజత పతకం సాధించిన తొలి భారత మహిళగా ఆమె రికార్డు నెలకొల్పింది. ఫైనల్‌లో మలేషియాకు చెందిన శివశంగరి సుబ్రహ్మణ్యం చేతిలో ఓటమి ఎదురైనా.. అనాహత్ సింగ్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. మహిళల సింగిల్స్ ఫైనల్లో అనాహత్ సింగ్.. శివశంగరి సుబ్రహ్మణ్యంతో తలపడింది. మ్యాచ్‌లో ఆరంభం నుంచే మలేషియా క్రీడాకారిణి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో అనాహత్ సింగ్ 4-11, 4-11, 7-11 తేడాతో ఓటమి పాలైంది. ఫైనల్లో ఓడినప్పటికీ.. ఆసియా క్రీడల్లో మహిళల సింగిల్స్‌లో రజత పతకం సాధించడం ద్వారా అనాహత్ సింగ్ భారత స్క్వాష్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది.

### తొలి భారత మహిళగా రికార్డు

ఆసియా క్రీడల్లో స్క్వాష్ మహిళల సింగిల్స్‌లో రజత పతకం సాధించిన తొలి భారత మహిళగా అనాహత్ సింగ్ నిలిచింది. కీలక దశల్లో ఒత్తిడిని అధిగమిస్తూ ఫైనల్ వరకు చేరుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈ విజయంతో భారత స్క్వాష్‌కు ఆసియా క్రీడల్లో మరో పతకం దక్కింది. అనాహత్ సింగ్ ప్రదర్శనపై అభిమానులు, క్రీడా వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే విభాగంలో పురుషుల సింగిల్స్‌లోనూ భారత్ రజత పతకం సాధించింది. భారత క్రీడాకారుడు అభయ్ సింగ్ పురుషుల సింగిల్స్‌లో రజతం గెలుచుకున్నాడు. దీంతో ఆసియా క్రీడల స్క్వాష్ పోటీల్లో భారత్‌కు మహిళల, పురుషుల సింగిల్స్ విభాగాల్లో రజత పతకాలు లభించాయి. ఫైనల్‌లో విజయం సాధించలేకపోయినా.. ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించడం అనాహత్ సింగ్ కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా మహిళల సింగిల్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డు నెలకొల్పడం ఆమె విజయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది.

# పీవీ సింధుకు బిగ్ షాక్..

## వరుసగా రెండు గేమ్‌లు కోల్పోయి ఔట్

### ఆసియా క్రీడల్లో ముగిసిన సింధు పోరాటం.. చైనా షట్లర్ చేతిలో ఓటమి




ఆసియా క్రీడలు 2026లో భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో చైనాకు చెందిన చెన్ యూఫెయ్ చేతిలో సింధు ఓటమి పాలైంది. తొలి గేమ్‌ను గెలిచినప్పటికీ.. ఆ తర్వాత వరుసగా రెండు గేమ్‌లను కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో పీవీ సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా పాయింట్లు సాధిస్తూ తొలి గేమ్‌ను 21-11తో సొంతం చేసుకుంది. దీంతో సింధు మ్యాచ్‌ను సులభంగా గెలుచుకునేలా కనిపించింది. అయితే రెండో గేమ్‌లో చెన్ యూఫెయ్ తన వ్యూహాన్ని మార్చుకుని పోటీని కఠినంగా మార్చింది.

### వరుసగా రెండు గేమ్‌లు కోల్పోయిన సింధు

రెండో గేమ్‌లో ఇరువురు క్రీడాకారిణుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కీలక దశలో చెన్ యూఫెయ్ వరుస పాయింట్లు సాధించడంతో సింధుపై ఒత్తిడి పెరిగింది. చివరకు 21-18తో రెండో గేమ్‌ను చెన్ యూఫెయ్ గెలుచుకుంది. మూడో గేమ్‌లోనూ చైనా క్రీడాకారిణి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. సింధుకు పుంజుకునే అవకాశం ఇవ్వకుండా వరుసగా పాయింట్లు సాధించి 21-10తో మూడో గేమ్‌ను గెలుచుకుంది. మొత్తంగా చెన్ యూఫెయ్ 18-21, 21-18, 21-10 గేమ్‌లతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. దీంతో పీవీ సింధు ఆసియా క్రీడలు 2026 మహిళల సింగిల్స్ విభాగంలో క్వార్టర్‌ఫైనల్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్‌లో ఆధిపత్యం చూపించిన సింధు.. ఆ తర్వాత ప్రత్యర్థి వ్యూహానికి సరైన సమాధానం ఇవ్వలేకపోయింది. కీలక దశల్లో చెన్ యూఫెయ్ తన ఆటతీరును మార్చుకోవడం మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది.

# ఆసియా క్రీడల క్రికెట్

## భారత్-ఆఫ్ఘన్ క్వార్టర్ ఫైనల్‌కు వాన గండం

- ఆసియా క్రీడల్లో భారత్-ఆఫ్ఘన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్
- పోరుకు అడ్డంకిగా మారిన భారీ వర్ష సూచన
- మ్యాచ్ రద్దయితే నేరుగా సెమీస్‌కు వెళ్లనున్న భారత్
- మెరుగైన ర్యాంకే టీమిండియాకు కలిసొచ్చే అంశం
- గతంలోనూ వర్షం కారణంగానే ఆఫ్ఘన్‌పై భారత్ స్వర్ణం కైవసం



ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్‌లో సోమవారం జరగనున్న క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌పై వర్షం ముప్పు పొంచి ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, ద్వితీయ శ్రేణి ఆఫ్ఘనిస్థాన్ జట్టుతో తలపడనుండగా, ఈ మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే, మెరుగైన ర్యాంకు ఆధారంగా టీమిండియా నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. నిషిన్‌లోని కొరోగి స్పోర్ట్స్ పార్క్ ఈ కీలక పోరుకు వేదిక కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30) భారత్-ఆఫ్ఘన్ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. దీనికి ముందు ఉదయం 5:30 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం 9 గంటలకు) పాకిస్థాన్, హాంకాంగ్ చైనా మధ్య తొలి క్వార్టర్ ఫైనల్ జరగనుంది. అయితే వాతావరణ సూచనల ప్రకారం, సోమవారం అక్కడ 97 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండటంతో రెండు మ్యాచ్‌ల నిర్వహణపై సందేహాలు నెలకొన్నాయి. ప్రైవేటు వాతావరణ సంస్థ 'ఆక్యువెదర్' నివేదిక ప్రకారం, పాకిస్థాన్ మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి 70 శాతం, భారత్ మ్యాచ్ టాస్ సమయానికి 40 శాతం వర్షం పడే సూచనలు ఉన్నాయి. రోజంతా వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో మ్యాచ్‌లు సజావుగా సాగడం కష్టంగా మారింది. నిబంధనల ప్రకారం, నాకౌట్ మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయితే, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ముందున్న జట్లను విజేతలుగా ప్రకటిస్తారు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆఫ్ఘనిస్థాన్ 10వ ర్యాంకులో ఉంది. అదేవిధంగా, పాకిస్థాన్ 6వ స్థానంలో, హాంకాంగ్ చైనా 24వ స్థానంలో కొనసాగుతున్నాయి. ఈ లెక్కన మ్యాచ్‌లు రద్దయితే భారత్, పాకిస్థాన్ జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. గతంలో 2023 ఆసియా క్రీడల ఫైనల్‌లోనూ భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వగా, మెరుగైన ర్యాంకు ఆధారంగా టీమిండియా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడం గమనార్హం.







# 'మండాడి' ఫేమ్ సూరి మరో చిత్రం..

## 'సంచారి'గా తెలుగులో గ్రాండ్ రిలీజ్

ఇటీవల 'మండాడి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను సైతం విశేషంగా ఆకట్టుకుని, నటుడిగా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించిన ప్రముఖ తమిళ నటుడు సూరి, ఇప్పుడు మరో ఆసక్తికరమైన చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఆయన, మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ, అంజలి ప్రధాన పాత్రలలో నటించిన తమిళ చిత్రం 'సంచారి' పేరుతో తెలుగులో అక్టోబర్ 1న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి 'సప్త గిరులు సప్త సాగరాలు' అనేది ట్యాగ్ లైన్. కలర్స్ అండ్ క్లాప్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత ఎం. సుబ్బారెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో మంచి స్పందనను రాబడుతోంది. సినిమాలోని ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, నటీనటుల అభినయం ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 'మండాడి'తో సూరి నటుడిగా అద్భుతమైన విజయాన్ని అందుకోగా, 'బెత్లహేమ్ కుటుంబ యూనిట్' వంటి చిత్రంతో నివిన్ పౌలీ కూడా బ్లాక్‌బస్టర్ హిట్ సాధించడం తెలిసిందే. ఇలాంటి ఇద్దరు విలక్షణ నటులు కలిసి నటించిన సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రానికి 'తంగ మీన్కల్', 'తారమణి', 'పేరంబు' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలకు దర్శకత్వం వహించిన జాతీయ అవార్డు గ్రహీత రామ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. రొమాంటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమాను ఆయన తనదైన శైలిలో తెరకెక్కించారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరో ప్రధాన బలంగా నిలవనున్నాయి. ఒకవైపు విలక్షణ నటులు, మరోవైపు విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు, అద్భుతమైన సంగీతం కలగలిసి 'సంచారి' చిత్రంపై ప్రేక్షకులలో క్యూరియాసిటీని పెంచుతున్నాయి. అక్టోబర్ 1న థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పిస్తుందో వేచి చూడాలి. వాస్తవానికి ఈ చిత్రం 'ఏళు కడల్ ఏళు మలై' పేరుతో తమిళంలో కొన్నాళ్ల కిందటే రూపుదిద్దుకుంది. ఇటీవల 'మండాడి'తో సూరి హిట్ కొట్టడం తెలిసిందే. ఇందులో తెలుగు నటుడు సుహాస్ కూడా ఉండడంతో తెలుగులోనూ 'మండాడి'కి మంచి మార్కులే పడ్డాయి. దాంతో సూరి గతంలో నటించిన 'ఏళు కడల్ ఏళు మలై' చిత్రాన్ని 'సంచారి' పేరుతో తెలుగులోకి తీసుకువస్తున్నారు.

# హీరో భార్యకు నచ్చలేదని నన్ను తీసేశారు: తాప్సీ



ప్రముఖ నటి తాప్సీ తన కెరీర్ ఆరంభంలో బాలీవుడ్‌లో ఎదుర్కొన్న కొన్ని అవమానకరమైన అనుభవాలను పంచుకున్నారు. హీరో భార్యకు తాను నచ్చలేదనే వింత కారణంతో తనను ఓ సినిమా నుంచి తనను తొలగించారని వెల్లడించారు. ఇటీవల నయన్‌దీప్ రక్షిత్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాప్సీ ఈ షాకింగ్ విషయాలను పంచుకున్నారు. తాప్సీ మాట్లాడుతూ, "ఓ సినిమాకు సంతకం చేసిన తర్వాత నన్ను తొలగించారు. కారణం ఏంటని అడిగితే, 'హీరో భార్యకు మీరు నచ్చలేదు' అని చెప్పారు. ఆ హీరో భార్యకు నేనెందుకు నచ్చలేదో ఇప్పటికీ నాకు తెలియదు" అని గుర్తుచేసుకున్నారు. అయితే ఆ నటుడు, ఆయన భార్య ఎవరనేది మాత్రం ఆమె వెల్లడించలేదు. మరో సందర్భంలో, ఓ ప్రముఖ హీరో తన స్థానంలో అతడికి బాగా సన్నిహితురాలైన నటిని తీసుకోవడం కోసం తనను సినిమా నుంచి తప్పించారని తాప్సీ పేర్కొన్నారు. అదే సమయంలో, పరిశ్రమలో నటీనటులను ఒకేరకమైన పాత్రలకు పరిమితం చేసే (టైప్‌కాస్ట్) ధోరణిపై కూడా తాప్సీ స్పందించారు. కొందరిని గ్లామర్ పాత్రలకు, మరికొందరిని సీరియస్ పాత్రలకు పరిమితం చేస్తారని, తన విషయంలో అలా జరగకుండా ఉండేందుకే కొన్ని ఆఫర్లను స్పష్టంగా తిరస్కరిస్తున్నానని ఆమె తెలిపారు. కాగా, తాప్సీ ఇటీవల 'అస్సి', 'గాంధారి' వంటి చిత్రాల్లో తన నటనతో ప్రశంసలు అందుకున్నారు.

# బాక్సాఫీస్ వద్ద ఆగని నాని జోరు..

## మూడ్రోజుల్లో 'ది ప్యారడైజ్'కు భారీ వసూళ్లు

## మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 136 కోట్ల గ్రాస్

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటించిన 'ది ప్యారడైజ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 136 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా రూ. 100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించిన సినిమాగా ఇప్పటికే రికార్డు సృష్టించింది. ఇప్పుడు మూడు రోజులకే ఈ భారీ వసూళ్లతో తన సత్తా చాటుతోంది. సినిమా వసూళ్లను పరిశీలిస్తే, మూడో రోజు సుమారు రూ. 22 కోట్ల గ్రాస్ వచ్చినట్లు తెలుస్తోంది. రెండో రోజుతో పోలిస్తే వసూళ్లలో స్వల్ప తగ్గుదల కనిపించినా, వారాంతపు సెలవుల కారణంగా కలెక్షన్లు స్థిరంగా కొనసాగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇవాళ కూడా దాదాపు ఇదే స్థాయిలో వసూళ్లు నమోదయ్యే అవకాశం ఉందని, ఇదే జోరు కొనసాగితే




త్వరలోనే 'ది ప్యారడైజ్' రూ. 150 కోట్ల గ్రాస్ మార్క్‌ను కూడా సులభంగా అందుకుంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.

# పెదవులకు సర్జరీపై వెనక్కి తగ్గా..

## సాయి పల్లవిని చూసి నేర్చుకున్నా: నివేదా పేతురాజ్



'మెంటల్ మది' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా పేతురాజ్, తన కెరీర్‌కు సంబంధించి కొన్ని సంచలన విషయాలను బయటపెట్టారు. ఒకానొక దశలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై, నటనకు పూర్తిగా గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఒకవేళ మళ్లీ అవకాశాలు రాకపోతే హిమాలయాలకు వెళ్లి ధ్యానం చేసుకుంటూ గడపాలని కూడా భావించినట్లు ఆమె చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆమె త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నివేదా తాజాగా తన గతాన్ని గుర్తుచేసుకుంటూ, 2023లో కొన్ని తప్పుడు నిర్ణయాలు, వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన డిప్రెషన్‌తో పాటు పానిక్ అటాక్స్‌ను ఎదుర్కొన్నానని వెల్లడించారు. ఆ పరిస్థితుల నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ సమయంలోనే సినిమాలకు దూరమవ్వాలనే ఆలోచన వచ్చిందని చెప్పారు. అదృష్టవశాత్తూ పరిస్థితులు అనుకూలించి మళ్లీ అవకాశాలు రావడంతో నటనపై దృష్టి సారించినట్లు వివరించారు. అంతేగాక కెరీర్ ఆరంభంలో తన రూపంపై అసంతృప్తితో పెదవులకు సర్జరీ చేయించుకోవాలని కూడా ఆలోచించినట్లు నివేదా తెలిపారు. ఈ విషయం గురించి తన వైద్యుడిని సంప్రదించగా, ఆయన తీవ్రంగా మందలించారని, భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి హెచ్చరించడంతో ఆ ఆలోచనను విరమించుకున్నానని అన్నారు. "సహజ సౌందర్యంతోనే సాయి పల్లవి, నిత్యామీనన్ వంటి నటీమణులు ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. వారిని చూశాక, నా రూపం గురించి నేను అనవసరంగా ఎందుకు ఆందోళన చెందుతున్నానో అర్థమైంది" అని నివేదా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకో విచిత్రమైన అనుభవం ఉందని, తాను ప్రతికూలంగా ఏదైనా ఊహించుకుంటే అది నిజమవుతుందని నివేదా పంచుకున్నారు. తన మాజీ ప్రియుడి విషయంలోనూ ఇలాంటిదే జరిగిందని, ఆ తర్వాత నుంచి ఎక్కువగా ఆలోచించడం మానేశానని ఆమె తెలిపారు. కష్టకాలం నుంచి బయటపడి ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీ అవ్వడం సంతోషంగా ఉందని నివేదా అన్నారు.

# మూర్ఖులతో వాదిస్తే మనమూ మూర్ఖులమే

## ఫ్యాన్స్‌కు సూర్య హితవు



తమిళ స్టార్ హీరో సూర్య తన అభిమానులకు కీలక సూచనలు చేశారు. సోషల్ మీడియాలో జరిగే ఫ్యాన్ వార్స్‌లో పాల్గొనవద్దని, ఆన్‌లైన్ ట్రోల్స్‌ను పట్టించుకోవద్దని హితవు పలికారు. "మూర్ఖులతో వాదిస్తే మనం కూడా మూర్ఖుల్లాగే కనిపిస్తాం" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అఖిల భారత సూర్య ఫ్యాన్స్ క్లబ్ నిర్వహించిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం ప్రేమను మాత్రమే పంచుదాం. ఎవరో ఓ మూర్ఖుడు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడని మనం కూడా స్పందిస్తే, చివరికి మనం కూడా మూర్ఖులమే అవుతాం, బాధపడతాం. మనం మనలా ఉందాం, వాళ్లను వాళ్లలా ఉండనీయండి. వాళ్లకు నచ్చజెప్పాలని, మార్చాలని ప్రయత్నించడం కష్టం. కొంతమంది అర్థం చేసుకున్నా, చాలామంది మారరు. మీ శక్తిని వృథా చేసుకోవద్దు. మీకు ఇష్టమైన పనిని ప్రతిరోజూ నిబద్ధతతో చేయండి, విజయం తప్పక వరిస్తుంది" అని సూర్య అభిమానులకు దిశానిర్దేశం చేశారు. కోలీవుడ్‌లో హీరోల అభిమానుల మధ్య సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో ఫ్యాన్ వార్స్ జరగడం సాధారణమే. ముఖ్యంగా కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఈ ట్రోలింగ్ మరింత ఎక్కువవుతుంది. ఈ క్రమంలో నటుడు సూర్య కూడా తరచూ ట్రోలింగ్ బారిన పడుతుంటారు. ఈ నేపథ్యంలోనే ఆయన తన అభిమానులకు ఈ విధంగా సూచనలు చేసినట్లు తెలుస్తోంది. అయితే, సూర్య వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఇతర హీరోల అభిమానులు, ఆయన తమను 'మూర్ఖులు' (ముట్టల్) అని పిలుస్తున్నారని, ఆయన భాషలో పరిణతి లేదని విమర్శిస్తున్నారు. మరోవైపు, సూర్య అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. "ఈ మాటలు మీకు తగిలితే, సూర్య చెబుతున్న ఆ మూర్ఖులు మీరే" అంటూ కౌంటర్లు ఇస్తున్నారు. ఈ ఏడాది సూర్యకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా బాగా కలిసొచ్చింది. ఇటీవల తన భార్య జ్యోతికతో 20వ వివాహ వార్షికోత్సవాన్ని స్కాట్లాండ్‌లో జరుపుకున్నారు. ఆయన నటించిన 'కరుప్పు', 'విశ్వనాథ్ & సన్స్' చిత్రాలు వరుసగా విజయాలు సాధించాయి. ఇటీవలే హీరోలు విజయ్, అజిత్ కుమార్ మధ్య స్నేహపూర్వక వాతావరణం కనిపించడం, ట్రోల్స్‌ను పట్టించుకోవద్దని అజిత్ కూడా గతంలో అభిమానులకు సూచించడం వంటి పరిణామాల నేపథ్యంలో సూర్య వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.. 'నారాయణమ్మ' పాట వచ్చేసింది!



విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నెం. 47) నుంచి సంగీత సందడి మొదలైంది. ఈ చిత్రం నుంచి 'నారాయణమ్మ' అనే తొలి పాటను చిత్రబృందం ఆదివారం విడుదల చేసింది. విడుదలైన కొద్దిసేపటికే ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. తమన్ స్వరపరిచిన ఈ మాస్ ఫోక్ నంబర్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. గాయకులు రామ్ మిరియాల, ప్రభ తమ గాత్రంతో పాటకు ఊపు తెచ్చారు. ముఖ్యంగా రామ్ మిరియాల వాయిస్ పాటకు జానపద కళను అద్దింది. ఈ పాటలో వెంకటేశ్ తనదైన ఎనర్జిటిక్ స్టెప్పులతో అభిమానులను ఉత్సాహపరిచారు. హీరోయిన్లు శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్‌లతో పాటు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డింపుల్ హయాతి తన గ్లామర్, మాస్ డ్యాన్స్‌తో అదరగొట్టింది. ఈ పాట విడుదల ఈవెంట్ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ, త్రివిక్రమ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



"గతంలో త్రివిక్రమ్ రచయితగా ఉన్నప్పుడు 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి క్లాసిక్ ప్రేమకథలు చేశాం. ఆ సినిమాల్లో నేను పెళ్లికాని వాడిని. ఇప్పుడు పెళ్లైంది, వైబ్ వేరేగా ఉంది. ఇది మామూలు కుటుంబం కాదు. 'ఆదర్శ కుటుంబం' వేరే లెవెల్‌లో ఉంటుంది. సరదాతో పాటు ప్రేక్షకులు ఎంజాయ్ చేసే ట్విస్టులు కూడా ఉంటాయి" అని సినిమాపై ఆసక్తిని పెంచారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకటేశ్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదట అక్టోబర్ 2న విడుదల చేయాలని భావించినా, తాజాగా అక్టోబర్ 9న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ మాస్ పాటతో ప్రమోషన్లు ప్రారంభించిన చిత్రబృందం, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయింది.

# ప్యారడైజ్'లోని శంకరన్న పాత్రపై కేటీఆర్ ప్రశంస..

## 'రామన్న' ప్రేమకు రుణపడి ఉంటానన్న ప్రియదర్శి



నాని 'ప్యారడైజ్' సినిమాపై, అందులో ప్రియదర్శి నటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. ఈ అభినందనలకు ప్రియదర్శి కృతజ్ఞతలు తెలుపుతూ స్పందించారు. వీరిద్దరి మధ్య సోషల్ మీడియాలో జరిగిన ఈ సంభాషణ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' చిత్రాన్ని వీక్షించిన కేటీఆర్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఆత్మగౌరవ పోరాటం, అణచివేతపై తిరుగుబాటు. అవసరమొస్తే గడ్డిపోచలు కూడా గడ్డపారలుగా మారతాయని సందేశాన్నిచ్చిన తమ్ముడు శ్రీకాంత్ ఓదెలకు మనస్ఫూర్తిగా అభినందనలు. ప్రధాన పాత్రలో జీవించిన మిత్రుడు నానికి శుభాకాంక్షలు. తమ్ముడు ప్రియదర్శికి ప్రత్యేక అభినందనలు" అని కేటీఆర్ పోస్ట్ చేశారు. కేటీఆర్ ప్రశంసలపై ప్రియదర్శి స్పందిస్తూ.. "పెళ్లిచూపుల నుంచి ప్యారడైజ్ వరకు నా సినిమాలపై మీరు చూపిస్తున్న ప్రేమకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మీకు నేను రుణపడి ఉంటాను రామన్నా" అని బదులిచ్చారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో ప్రియదర్శి 'ఎమ్మెల్యే శంకరన్న' పాత్రను పోషించారు. ఈ పాత్ర ఆహార్యం, హావభావాలు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలి ఉన్నాయంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే, ఇది తెలంగాణలో తన అనుభవాల ఆధారంగా అల్లుకున్న కల్పిత కథ అని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గతంలోనే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శంకరన్న పాత్రను కేటీఆర్ ప్రత్యేకంగా మెచ్చుకోవడం సినిమాపై రాజకీయ చర్చను మరింత పెంచింది.

# నాకు అత్తగారంటేనే ఇష్టం

## కేబీసీలో అసలు విషయం చెప్పిన అమితాబ్ బచ్చన్

- 'కౌన్ బనేగా కరోడ్‌పతి' షోలో అమితాబ్‌కు ఎదురైన సరదా ప్రశ్నలు
- అత్తగారింట్లో ఎవరంటే ఎక్కువ ఇష్టమని అడిగిన కంటెస్టెంట్
- మామగారి కన్నా అత్తగారంటేనే ఇష్టమని చెప్పిన బిగ్ బీ
- అత్తగారింటిని మిస్ అవుతారా? అనే ప్రశ్నకు చమత్కారంగా బదులు



మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) సీజన్ 18లో ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. హాట్ సీట్‌లో కూర్చున్న అహేలి అనే కంటెస్టెంట్, అమితాబ్‌ను సరదాగా కొన్ని వ్యక్తిగత ప్రశ్నలు అడిగారు. అమితాబ్ భార్య జయా బచ్చన్ బెంగాల్‌కు చెందిన వారని గుర్తుచేస్తూ, "మీరు బెంగాల్ అల్లుడు.. అందుకే మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాను" అంటూ ఆమె సంభాషణను ప్రారంభించారు. ఈ క్రమంలో ఆమె, "మీ అత్తగారు, మామగారిలో మీకు ఎవరంటే ఎక్కువ ఇష్టం?" అని ప్రశ్నించగా.. అమితాబ్ ఏమాత్రం తడుముకోకుండా "నాకు నా అత్తగారంటేనే ఇష్టం" అని సమాధానమిచ్చారు. అనంతరం, "మీరు అత్తగారింట్లో దేనిని ఎక్కువగా మిస్ అవుతారు?" అని అహేలి మరో ప్రశ్న అడగ్గా, బిగ్ బీ తనదైన శైలిలో చమత్కరించారు. "అత్తగారింటి నుంచి వచ్చేవాళ్లు దానిని మిస్ అవ్వాలి కానీ, నేనెందుకు మిస్ అవుతాను?" అని బదులిచ్చి అక్కడ ఉన్నవారందరినీ నవ్వించారు. ఈ సరదా సంభాషణతో కేబీసీ ఎపిసోడ్ మరింత ఆసక్తికరంగా మారింది. ఇదిలావుండగా, జయ బచ్చన్ తల్లిదండ్రులు ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ తరుణ్ కుమార్ భాదురి, ఇందిరా భాదురి. అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్‌ల వివాహం 1973లో జరిగింది. వీరికి అభిషేక్ బచ్చన్, శ్వేతా బచ్చన్ నందా అనే ఇద్దరు సంతానం ఉన్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339